


STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 86 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 05 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్





# ఇంతమంది వస్తారని ఊహించలేదు

## విజయోత్సవాల్లో తొక్కిసలాటఘటనలో 11 మంది మృతి





తొక్కిసలాట ఘటనపై సీఎం సిద్ధరామయ్య

బెంగళూరులో ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవాల్లో తొక్కిసలాట

ఘటనలో 11 మంది మృతి,

పలువురికి గాయాలు

ఊహించనంత జనం వచ్చారన్న

సీఎం సిద్ధరామయ్య

మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటన

బెంగళూరులో బుధవారం ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవాల్లో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంత భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారని తాము ఊహించలేకపోయామని ఆయన విచారం వ్యక్తం చేశారు. విలేకరులతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ, "ఈ దుర్ఘటన మా విజయోత్సాహాన్ని నీరుగార్చింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని అన్నారు. మంగళవారం రాత్రి ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ ఆలస్యంగా ముగియడంతో, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఈ విజయోత్సవాలను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ భాగస్వామ్యంతో కూడా కొన్ని కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టామని ఆయన వివరించారు."ప్రజల స్పందన మా అంచనాలను మించిపోయింది. విధానసౌధ ముందు లక్షకు పైగా జనం గుమిగూడినా అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగలేదు. కానీ చిన్నస్వామి స్టేడియం వద్ద ఈ విషాదం సంభవించింది. క్రికెట్ అసోసియేషన్ గానీ, ప్రభుత్వం గానీ ఇంతటి పరిణామం ఊహించలేదు. స్టేడియం సామర్థ్యం 35,000 కాగా, రెండు నుంచి మూడు లక్షల మంది ప్రజలు తరలివచ్చారని అంచనా. స్టేడియం సామర్థ్యానికి అనుగుణంగానే ప్రజలు వస్తారని భావించాం" అని సిద్ధరామయ్య తెలిపారు. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని, గాయపడిన వారికి ఉచితంగా వైద్యం అందిస్తామని ఆయన ప్రకటించారు.



# బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పన పరిహారం

**న్యూఢిల్లీ,జూన్4(సమయజ్యోతి):**

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన దుర్ఘటన హృదయ విదారకమైనదని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. దీంతోపాటు– మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు. బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ వేడుకల్లో జరిగిన తొక్కిసలాట భయానక దృశ్యాల్ని మిగిల్చింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ విషాదకర ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా స్పందించారు. ఈ వేడుకలకు మేము ఊహించలేని విధంగా జనాలు వచ్చారని సీఎం అన్నారు. స్టేడియం సామర్థం 35,000 మంది కాగా, అనూహ్యంగా రెండు నుంచి మూడు లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు.

# కాంగ్రెస్ చేతకానితనమే కారణం

### తొక్కిసలాట దురదృష్టకర ఘటన

**న్యూఢిల్లీ,జూన్4(సమయజ్యోతి):**



బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, పోలీసుల వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ఆర్సిబి విక్టరీ పరేడ్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు– చేయకపోవడం దారుణమన్నారు. అభిమానులను నియంత్రించలేక పోయామని ఆ రాష్ట్ర సిఎం, డిప్యూటీ– సిఎం ప్రకటించడం వారి చేతకాని తనానికి నిదర్శనమని ఆయన విమర్శలు చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని కోరుకుంటు–న్నానని.. ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కిషన్ రెడ్డి అన్నారు.

# రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

### కేసీఆర్ ఏం తప్ప చేశారని నోటీసులు ఇచ్చారు

### ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,జూన్4(సమయజ్యోతి):**



రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని..మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు.

2లో

# జూలై21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**న్యూఢిల్లీ,జూన్4(సమయజ్యోతి):**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకూ జరుగుతాయి. ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజూ బుధవారం విలేకరులకు తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ– ఈ తేదీలను సిఫార్సు చేసిందని,ఈ మేరకు సమావేశాలను ఖరారు చేశామని ఆయన వివరించారు. ఆపరేషన్ సిందూర్ ఇతర వీషయాలను చర్చించేందుకు వెంటనే పార్లమెంట్ ప్రత్యేక సెషన్ ఏర్పాటు– జరగాలని ప్రతిపక్షాలు, ప్రత్యేకించి కాంగ్రెస్ పట్టుబడుతోంది. ఈ దశలోనే విపక్షాల డిమాండ్ గురించి ఏమి చెప్పకుండా ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను వెల్లడించింది. మరి ప్రతిపక్షాల డిమాండ్ గురించి ఏం చెపుతారు? అని విలేకరులు ప్రశ్నించగా , అన్ని విషయాలను పార్లమెంటరీ నిబంధనల మేరకు వర్షాకాల సమావేశాల్లోనే చర్చించవచ్చునని మంత్రి జవాబు ఇచ్చారు.

# ఆపరేషన్ సిందూర్ రాత్రి మెలకువతో ప్రధాని

### ప్రతి నిముషం దాడులపై ఆరా తీసారు

### మీడియాకు వెల్లడించిన మంత్రి జితేంద్రసింగ్

**న్యూఢిల్లీ,జూన్4(సమయజ్యోతి):**



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సందర్భంలో ఆ రోజు రాత్రి ప్రధాని మోడీ నిముషనిముషానికి వివరాలు తెలుసుకుంటూ గడిపారని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ వెల్లడించారు. అర్ధరాత్రి సమయంలో చేపట్టిన ఈ ఆపరేషన్‌ను ప్రధాని మోదీ ఎలా పర్యవేక్షించారనే విషయాన్ని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తాజాగా వెల్లడించారు. ఇండియన్ ఆర్మీ మే 7వ తేదీ రాత్రి పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థలను ధ్వంసం చేసిందని తెలిపారు. ఆ సమయంలో ప్రధాని మోదీ ప్రతి నిమిషం.. ఎక్కడ ఏం జరిగింది. ఎలా జరిగిందనే విషయాలను పర్యవేక్షించారని చెప్పారు. ఈ ఆపరేషన్ సమయంలో ప్రధాని ఎటువంటి ఒత్తిడికి లోను కాలేదని మంత్రి స్పష్టం చేశారు. సాధారణంగానే ప్రధాని మోదీ.. ఎక్కువగా రాత్రి సమయాల్లోనే పని చేస్తుంటారని చెప్పుకొచ్చారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్‌ను సైతం ఆయన రాత్రి సమయంలో పర్యవేక్షించారని తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాన మంత్రి కార్యాలయం సహాయ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. రక్షణ బలగాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో ఆయా బలగాలకు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపై ఒక స్పష్టత ఏర్పడిందన్నారు.

# అణు ఒప్పందంపై అమెరికా తొలి ప్రతిపాదన.. విమర్శించిన ఇరాన్



అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఒమన్ రాజధాని మస్కట్ లో జరిగిన పరోక్ష సమావేశంలో చర్చలు కొనసాగించాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నాయి. దాంతో ఈ విషయంలో తొలి అడుగు పడింది.అయితే అణుఒప్పందానికి సంబంధించి అమెరికా నుంచి వచ్చిన తొలి ప్రతిపాదనపై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ విమర్శలు చేశారు. యూఎస్ ప్రతిపాదన తమ చర్యలకు పూర్తి వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించారు. దేశంలో 100 న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లు ఉన్నా దేశం సుసంపన్నం కాకుంటే అవి ఉపయోగపడవని, మళ్లీ నిధుల కోసం అమెరికా ముందు చేయిచాచాల్సి వస్తుందని అన్నారు.



2లో.

# నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

### మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం

### లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి

**ఖమ్మం,జూన్4(సమయజ్యోతి):**

ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు.

# విజయోత్సాహంలో ఘోర విషాదం

**ఆర్‌సిబి విజయోత్సవ సభలో అపశృతి**

**చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట**

**ఘటనలో పదిమంది మృతి....50మందికి గాయాలు**

**భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట**

**కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు**

**బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటి సిఎం స్వాగతం**

**బెంగళూరు,జూన్4(సమయజ్యోతి):**

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజయోత్సాహంలో విషాదం చోటుచేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పదిమంది మృత్యువాతపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను పోలీసులు నియంత్రించలేకపోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు.వారిని వివిధ అస్పత్రులకు తరలించారు.అభిమానులను నియంత్రించేందు కు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు-న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

మొదటిపేజీ తరువాయి

# రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చున్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీ-ఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీ-ఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మిటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మిటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండే కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి - పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీ-ఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీ-సులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు. కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విపించకపోవడం శోచనీయం. ఆయన కనీసం బకనచర్ల ప్రాజెక్టు విషయాని-కై-నా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు- రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# విద్యుత్ శాఖ అధికారి అమానవీయ ప్రవర్తన

**గుల్జార్ హౌజ్ మృతుల కుటుంబం పట్ల దురుసుతనం**

**చర్యలు తీసుకోవాలంటూ**

**సిఎంకు రాజాసింగ్ లేఖ**

**హైదరాబాద్,జూన్4(సమయజ్యోతి):**

గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద బాధితుల పట్ల విద్యుత్ శాఖ అధికారి అమానవీయ ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని అభ్యర్థిస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. చార్మినార్‌లోని గుల్జార్ హౌస్‌లో జరిగిన వినాశకరమైన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన మన నగరాన్ని కలచివేసింది. మృతుల కుటుంబానికి ఊహించలేని దుఃఖాన్ని కలిగించింది. బాధితులకు పరిపాలన సాధ్యమైనంత మద్దతు అందించాల్సిన సమయంలో విద్యుత్ శాఖకు చెందిన ఓ అధికారి వారిపట్ల అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించాడు. ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబం నుంచి ...2.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశాడు. అంతే కాకుండా.. ఇంట్లోని ఓ మహిళా సభ్యురాలి పట్ల అభ్యంతరకరమైన భాషను కూడా ఉపయోగించారు. ఆ అధికారి ఆమె ఫోన్‌ను లాక్కొని బెదిరింపులకు దిగాడు. ఇప్పటికే బాధలో ఉన్న కుటుంబాన్ని మరింత ఇబ్బంది పెట్టడం దారుణం.. ఇటువంటి ప్రవర్తన ఆమోదయోగ్యం కాదు. ఇది ప్రజా సేవా నైతికతను ఉల్లంఘించడం. ఇలాంటి ఘటనలు ప్రభుత్వ యంత్రాంగానికి చెడ్డపేరు తెస్తాయి. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఈ నేపథ్యంలో పూర్తి దర్యాప్తు జరిగే వరకు సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయండి..సంఘటనపై ఉన్నత స్థాయి విచారణను ప్రారంభించండి. అధికారిపై చట్టపరమైన, క్రమశిక్షణా చర్యలు తీసుకునేలా చూసుకోండి. బాధిత కుటు-ంబానికి అవసరమైన రక్షణ, మద్దతు అందించాలని రాజాసింగ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, సిరిసిల్ల పట్టణంలో బుధవారం జరిగిన పలువురి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



మొదటిపేజీ తరువాయి

# అణు ఒప్పందంపై అమెరికా తొలి ప్రతిపాదన.. విమర్శించిన ఇరాన్

అయితే అమెరికాతో అణు ఒప్పందాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు మాత్రం ఖమేనీ పేర్కొనలేదు. అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ యూఎస్ ప్రతిపాదన గురించి మాత్రం ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. అయితే ఆక్సియోస్ అనే వార్తా వెబ్‌సైట్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇరాన్ తన చుట్టు పక్కల దేశాలతో కలిసి యురేనియం శుద్ధి కోసం ఒక కన్సార్టియంను ఏర్పాటు చేయాలని అమెరికా ప్రతిపాదించింది. కానీ దీనివల్ల టెహ్రాన్‌కు ఎంత నష్టం వాటిల్లుతుందనే విషయం తెలియాల్సి ఉంది.అయితే ఇరుదేశాల మధ్య ఒప్పందం విఫలమైతే ఇప్పటికే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఇరాన్ ఆర్థికవ్యవస్థ మరింత పతనమయ్యే అవకాశం ఉంది. మరోవైపు మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు కొద్దికాలంగా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మరోసారి అణుఒప్పందం కుదుర్చుకోవడానికి ట్రంప్ సంసిద్ధత వ్యక్తంచేశారు.దీనిపై ఇటీవల ఒమన్‌లో ఉన్నతస్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చలు నిర్మాణాత్మకంగా జరిగి ఫలవంతం అయ్యాయని చర్చల్లో పాల్గొన్న అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ పేర్కొన్నారు. న్యూక్లియర్ డీల్ కుదరకపోతే సైనిక చర్యలకు దిగుతామంటూ ట్రంప్ హెచ్చరికలు కూడా చేశారు. ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు చేయడానికి ఇజ్రాయెల్ కూడా ఎదురుచూస్తోందని అన్నారు. ఇరాన్‌తో గతంలో అణుఒప్పందం చేసుకున్న అమెరికా.. 2018లో ట్రంప్ హయాంలోనే దాని నుంచి వైదొలిగింది.

# చరిత్ర విభాగంలో పి.హెచ్.డి పట్టా పొందిన మౌలానా ముహమ్మద్ యాకుబ్ అలీ అసదీ

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**



ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్ చరిత్ర విభాగం లెక్చరర్ మీర్ వాజిద్ అలీ కుమారుడు,మౌలానా ముహమ్మద్ యాకుబ్ అలీ అసదీ కి చరిత్ర విభాగంలో పీహెచ్‌డీ పట్టా లభించింది.ఆయన పరిశోధనా థీసిస్ ఓరల్ హిస్టరీ: వాయిసెస్ ఆఫ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్: ప్రిపరేషన్ ఆఫ్ డాక్యుమెంట్ ఆఫ్ ది డాక్యుమెంట్ ఆఫ్ ది గ్రూప్స్ త్రూ ఇంటర్వ్యూస్. హర్యానాలోని కైతాల్‌లోని ఐఐఎల్ఎం (నీలం) విశ్వవిద్యాలయం పీహెచ్‌డీకి అర్హత కలిగి ఉందని ప్రకటించారు.ముహమ్మద్ యాకుబ్ అలీ అసదీ సూపర్ వైజర్ డాక్టర్ అజ్మీర్ సింగ్ పునియా పర్యవేక్షణలో తన పరిశోధనా థీసిస్‌ను పూర్తి చేశారు.ఆయన పరిశోధనా థీసిస్ ప్రజెంటేషన్ ఏప్రిల్ 2, 2025న విశ్వవిద్యాలయ చరిత్ర విభాగం నిపుణుల సమక్షంలో జరిగింది.డాక్టరేట్ డిగ్రీ పొందినందుకు బంధువులు మరియు స్నేహితులు మౌలానా ముహమ్మద్ యాకుబ్ అలీ అసదీ ని అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# ఆపరేషన్ సిందూర్ రాత్రి మెలకువతో ప్రధాని

అయితే ఈ తరహా నిర్ణయం గతంలో ఎన్నడూ తీసుకోలేదని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంలో.. ప్రధాని మోదీ పక్కా స్పష్టతతో ఉన్నారన్నారు. అంతేకాకుండా.. ఈ దాడుల సమయంలో పౌరులకు ఎటు-వంటి హానీ జరగకూడదన్నది ఆయన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఇక పాకిస్థాన్ అణుబాంబుల పేరుతో భయపెట్టే ప్రయత్నం చేసినా.. ప్రధాని భయపడలేదన్నారు మంత్రి జితేంద్ర సింగ్. ప్రధాని మోదీ వ్యక్తిగతంగా కానీ.. దేశ భద్రత పరంగా కానీ.. ఎలాంటి భయాందోళనకు గురికాలేదన్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఖచ్చితమైన టార్గెట్‌తో.. సంయమనంతో చేసిందని స్పష్టం చేశారు. ఈ దాడులు కేవలం ఉగ్రవాద స్థావరాలు, వాటి మౌలిక సదుపాయాలే లక్ష్యంగా చేసుకుందే కానీ.. పౌరులు, ఆ దేశ సైనికులను టార్గెట్‌గా చేసుకోలేదని గుర్తు చేశారు. భారత దేశ పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడి చేసి.. పౌరులతోపాటు- సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుందని వివరించారు. దీంతో భారత్ ప్రతీకార చర్యలకు దిగిందని.. పాకిస్థాన్‌లోని కీలకమైన సైనిక స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేసిందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు.

# సనాతన ధర్మంలో విడాకులు ఎక్కడివి

**పవన్‌కు నారాయణ చురకలు**

**అమరావతి,జూన్4(సమయజ్యోతి):**

ఎపి డిప్యూడి సిఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన కామెంట్స్ చేశారు. పవన్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశంలో మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ పాటించే సనాతన ధర్మం క్రూరమైనదని.. అరాచకమైనదని తీవ్ర విమర్శలు చేశారు. 'సనాతన ధర్మాన్ని సమర్ధించే పవన్ కళ్యాణ్‌ను అరెస్ట్ చేయాలి. దాన్ని సమర్ధించిన వాళ్ళను అరెస్ట్ చేయాలి. సనాతన ధర్మంలో విడాకులే లేనప్పుడు.. పవన్ కళ్యాణ్ ఎలా విడాకులు తీసుకున్నాడు. సనాతన ధర్మాన్ని విమర్శించే వారిపై పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలంటు-న్నారు.. కానీ ఆ ధర్మాన్ని సమర్ధించే వారిని శిక్షించాలి' అని సిపిఐ నారాయణ అన్నారు.

# నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-ంబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పే-÷-టటె- ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on X @SCRailwayindia S.C రైల్వే యొక్క టెండర్ నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్‌లో చూడవచ్చు: www.scr.indianrailways.gov.in

**నం Y/C. e-Auction/HYB/2025-26. తేదీ 04.06.2025**

PUB/0678

"RDN, హోమ్ కేటగిరీ నుండి, పార్కింగ్ స్టాండ్ మరియు చెల్లించే మరియు చెల్లించే మరియు సౌత్ సెంట్రల్ రైల్వే యొక్క హైదరాబాద్ విభాగంలో మరుగుదొడ్లను ఉపయోగించడం ద్వారా వాణిజ్య పబ్లిక్సీ కాంట్రాక్టుల అవార్డు. ఇ-వేలం యొక్క షెడ్యూల్ క్రింద ఇవ్వబడింది:

| ఎస్. నం. | వర్గం | కేటలాగ్ సంఖ్య | వివరాలు | వేలం తేదీ | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | ADVT-HYB-MDAK-OH-11-25-1RDN-(హోమ్ యొక్క ప్రకటనలు) | HYB-RDN-FMClust | ప్రకటన హక్కుల నుండి మెదక్, గజ్వే & సిడిప్యాట్ రైల్వే స్టేషన్లలో హోమ్ కేటగిరీ కింద | 11/06/2025 | 11:00 | 11:30 |
| 2 | FM-OSN-129-25-1 స్టేషన్ ఆవరణలో ప్రకటనలు (నాన్-డిజిటల్) | HYB-RDN-FMClust | స్టేషన్లలో ప్రకటనల హక్కులు DQR, YKP, HPG, FM, BDVL & UR | 11/06/2025 | 11:10 | 11:40 |
| 3 | పార్కింగ్ | HYB-PRKG-NZB | నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ స్థలాల పురస్కారం | 13/06/2025 | 11:30 | 12:00 |
| 4 | చెల్లించి మరుగుదొడ్లు వాడండి | HYB-PnU-KCG-1 | కాచెగుడా రైల్వే స్టేషన్ వద్ద ప్లాట్‌ఫాం నం 1 లో పే వాడకం యొక్క ఆపరేషన్ & నిర్వహణ | 20/06/2025 | 12:00 | 12:30 |

A0833 — సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

# మాదాపూర్, నల్లూర్, కిసాన్ నగర్ రెవెన్యూ సదస్సులలో పాల్గొన్న కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

భూ భారతి రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం నిజామాబాద్ జిల్లా జక్రాన్పల్లి మండలం మాదాపూర్, ముప్కాల్ మండలం నల్లూర్, బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన రైతులతో భేటీ అయ్యి, వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఒకే దరఖాస్తులో రైతులు రెండు, మూడు రకాల భూ సమస్యలను పేర్కొనవచ్చని తెలిపారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఆన్లైన్ లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. భూ రికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం 18 రాష్ట్రాలలో సమగ్ర అధ్యయనం జరిపి, నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సమయపాలన పాటిస్తూ, అర్జీలు స్వీకరించాలని రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు



మార్గనిర్దేశం చేశామని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహశీల్దార్ కిరణ్మయి, బాల్కొండ తహసిల్దార్ శ్రీధర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు ఉన్నారు.



# వార్డుల్లో పారిశుద్ధం నిర్వహణపై అవగాహన

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని 13వ, 26వ వార్డుల్లో బుధవారం మున్సిపల్ కమిషనర్ రాజు ఆధ్వర్యంలో 100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుధ్య పనులను కమిషనర్ క్షేత్రస్థాయిగా పరిశీలించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, వార్డ్ ఆఫీసర్ శివకుమార్, సానిటరీ జవాన్లు నర్సయ్య , రవి, మాజీ కౌన్సిలర్ బరాడ్ రమేష్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి: బిజెపి, తాసిల్దారుకు వినతి పత్రం అందజేత

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా రైతుల సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తానని ఇవ్వకుండా కాలక్షేపం చేస్తూ రైతులకు అసౌకర్యం కలిగిస్తున్నదని పేర్కొంటూ బిజెపి మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో తహశీల్దార్ సురేష్ కు, విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం హామీలను అమలు చేయాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మీస సంజీవ్, మెంగని మహేందర్, బాధ నరేష్, గుండవెని తిరుపతి, ఎదునూరి గోపి, చిగురు వెంకన్న, దీటి సత్తయ్య, తాడేపు రఘుపతి, మ్యాకల ఎల్లం, చీకోటి శేఖర్, రమేష్, సాయి, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాడి రైతు కుమార్తె వివాహానికి పుస్తే మట్టలు వితరణ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ లో బుధవారము పాడి రైతు వెలుముల రాజ నరేందర్ రెడ్డి మాధవి దంపతుల కుమార్తె లిఖిత వివాహానికి డైరీ చైర్మన్ విద్యాసాగర్ రావు, కార్యదర్శి వెల్ముల రాజిరెడ్డి, డైరీ సూపర్వైజర్ కనమేని వరప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ డైరీ వారి పుస్తె మట్టలు వితరణ చేశారు.



# గ్రామాలలో కొనసాగుతున్నా రెవిన్యూ సదస్సులు

**సమయజ్యోతి న్యూస్ జూన్ 4 బజార్ హత్నూర్ బోథ్**

సోనాల మండలంలోని గొల్లాపూర్ గ్రామంలో తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్ ఆధ్వర్యం లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ ఏవైనా భూ సమస్యలు ఉంటే తక్షణ పరిష్కారం కొరకు రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని రైతులందరూ ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు.రైతుల సందేశాలను పరిష్కార మార్గాలు ఉన్నాయి అని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల గిర్ధవార్ శ్యాంసుందర్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ, ఏఈఓ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు



# మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత ప్రచారం

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో**

**జూన్ 04.**

నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక నాయకుడి కళా బృందాలు మరింత ప్రభావవంతమైన ప్రచారాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం ప్రాంగణంలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నియంత్రణ, ఎస్సీ మరియు ఎస్టీ అట్రాసిటీస్ చట్టం మరియు సీనియర్ సిటిజన్స్ సంక్షేమ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి నిర్వహించిన ప్రగతి రథం – ప్రజా అవగాహన, రథయాత్ర వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల కారణంగా యువత భవిష్యత్తు నిరంతరం అంధకారంలో నాశనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2న మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా ఏర్పాటు సందర్భంగా, జిల్లా అంతటా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఒక నెల పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. గ్రామ స్థాయిలో కూడా మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, వృద్ధుల హక్కులు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మికుల నిషేధం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు మరియు ఇతర



అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని ఆమె కళాకారులకు సూచించారు.జిల్లా ప్రజా సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, కళాకారులు సుదర్శన్, నాగరాజు, రఘునాథ్, లక్ష్మణ్, సుదర్శన్, మాధవి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణనికి భూమీ పూజ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ జూన్ 4 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం బుధవారం డిప్యూటి సీఎం దత్తత తీసుకున్న పీప్పిరి గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకొని వినియోగించుకోవాలని ఆయన సూచించారు ఈ కార్య క్రమం లో స్థానిక అధికారులు నాయకులు లబ్దిదారులు ప్రజలు పాల్గొన్నారు



# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన చిన్ననాటి స్నేహితులు

**సమయజ్యోతి న్యూస్ కమలాపూర్.**

హనుమకొండ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామానికి చెందిన జనగాని సుభాష్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి మరణించడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న సుభాష్ కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు, పదవ తరగతి 95 బి96 సంవత్సరానికి చెందిన స్నేహితులు వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సుభాష్ కుమారుడికి 52,000 విలువగల ఫిక్స్ డిపాజిట్ పత్రాన్ని అందజేశారు. సుభాష్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మిత్రులు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాట్ల కుమారస్వామి, కనుకుంట్ల శ్రీనివాస్, పెంట వీరస్వామి, సామ్రాజ్యం, యుగంధర్ రెడ్డి, కనుకుంట్ల రాజు, మాట్ల కుమార్ వార్డు మెంబర్, రామ్ శెట్టి ప్రకాష్, బండి రాజ కిషోర్, గొట్టే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# తాజా మాంసము విక్రయించకపోతే చర్యలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మాంసం విక్రతలకు అధికారులు నిబంధనలు జారీ చేశారు. వినియోగదారుల ఫిర్యాదులపై స్పందించిన అధికారులు, తాజా మాంసాన్ని విక్రయించాలని పశువైద్యాధికారిని నిఖిల, ఈవో రమేష్ ఆదేశించగా, పంచాయతీ సిబ్బంది రాజు, రవి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. పశు వైద్యాధికారి ధృవీకరించి, ముద్ర వేసిన అనంతరమే మాంసాన్ని విక్రయించాలని పేర్కొన్నారు.

సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# మరోమారు కోరలు చాస్తోన్న కరోనా

ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే దేశంలో నాలుగువేల కేసులు నమోదైనట్లు సమచారం. అలాగే మరణాలుకూడా నమోదవుతున్నాయి. ఇది అంత డేంజర్ కాదంటున్నా తీవ్రతను తక్కువ చేయడా నికి లేదు. అలాగే తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. ఈ వేరియంట్లు- అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. ముమ్ముందు దీని తీవ్రత తెలియనుంది. పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినా కరోనా మానవాళిని వణికించింది. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. పరిశుభ్రత, పరిసరలాల శుభ్రత వంటివి ప్రధాన ఆయుధంగా గుర్తించాలి. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడుతున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాల్సి ఉంది. అలాగే ప్రజలను అప్రమత్తం చేయల్సిన అవసరం ఉంది. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా తీసుకుని ప్రజలు మసులకుంటే మంచిది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే వైరస్‌లు వస్తూ పోతుంటాయి. మనం జాగ్రత్తలు తీసుకుంటూ జీవత గమ్యాన్ని సాగించాల్సి ఉంది. ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు ఇంకా మెదలుతూనే వున్నాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది. కరోనా ప్రభావం ఎంతకాలం ఉంటుందన్న దానికి సమాధానం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగిస్తోంది. కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా పయనిస్తామా అన్న ఆందోళన కలుగుతోంది. కరోనా తీవ్ర రూపం దాల్చి, మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భారత్ లాంటి దేశాలు అతలా కుతలం అవుతాయ. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి. గత రెండు వేవ్‌లలో వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతిన్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పని పరిస్థితిని చూశాం. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీయవచ్చని ఇప్పటికే అనుభవంలోకి వచ్చింది. కరోనా నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించిన సందర్భాన్ని చూశాం. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని ఒకవైపు..జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజల జీవితాలను భయాందోళనలోకి నెడుతోంది. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో తాజా కరోనా వ్యాప్తి ఆందోలన కలిగించేదే. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచనే అవుతుంది. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ కొత్త రకం వైరస్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. అయితే గతంలో తీసుకున్న ముందు జాగ్రత్తలే ఇప్పుడు కూడా తీసుకుంటే మంచిది. మాస్కులు ధరించడం, దూరం పాటించడం, పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటివి ఎల్లవేళలలా అవసరమని గుర్తించాలి.

# సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి

## - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**సమయజ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 04**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామ వేదికగా సుమారు 1500కోట్ల, రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర శాఖల మంత్రులు రానున్న నేపథ్యంలో బహిరంగ సభ స్థలాన్ని,ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ,రేపు అనగా శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం కోసం వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని,ఏర్పాట్లును పరిశీలించడం జరిగిందన్నారు.

తెలంగాణ ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపి వాటిని ఆచరణలో చూపిస్తున్నారని అన్నారు.ఈ మెరుకు ప్రతి ఎమ్మెల్యే తో మాట్లాడి కొన్ని సంవత్సరాలుగా శాశ్వతంగా నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి,కి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి తెర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి 6 తారీకు జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కాకుండా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున భువనగిరి నియోజకవర్గం నుండి యువకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తెలిపారు.30 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న గంధమల్ల ప్రాజెక్టు 700 కోట్లతో,ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లతో, యాదాద్రి మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 183 కోట్లతో, యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి కోసం 100, కోట్లతో ,%జ==-వీ==%, ఆర్ అండ్ బి,నిధులు 80 కోట్ల రూపాయల తో, యాదగిరిగుట్టలో వేద పాఠశాల నిర్మాణానికి 46 కోట్లతో,వేర్ హౌస్ గోదాముల 20 కోట్లతో,కొలనుపాక, కాల్వపల్లి,హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల కోసం 15 కోట్లతో, అదేవిధంగా మోటకొండూరును కేవలం మండలంగా చేసి గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని,అందుకే ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కోసం మూడు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.వీటన్నింటిని శంకుస్థాపన చేసేందుకు జూన్ 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి రానున్నట్లు



తెలిపారు.ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు,ప్రజాప్రతినిధులు, యువకులు,తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.

# భూభారతి చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం జిల్లా కలెక్టర్

**సమయజ్యోతి వలిగొండ మండలం జూన్ 04**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి చట్టం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సూచించారు.

బుధవారం రోజు న వలిగొండ మండలం నాగారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొని భూ సమస్యలపై దరఖాస్తులను పరిశీలించారు. ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో వలిగొండ మండల తాసిల్దార్ డి.దశరథ్, ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి , సీనియర్ అసిస్టెంట్ మనోహర్ ,రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# హస్నాబాద్ గ్రామం నుండి జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపికయినా పట్నం నరేష్ ను సన్మానించిన గ్రామ పద్మనాయక వెలమ సంఘ కమిటీ సభ్యులు

**జగిత్యాల టౌన్ జూన్ 04 (సమయజ్యోతి).**

జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన పట్నం యాదవ్వ కనకయ్య కుమారుడు పట్నం నరేష్ జూనియర్ సివిల్ జడ్జి గా నియమితులైన సందర్భంగా హస్నాబాద్ గ్రామ పద్మనాయక వెలమ సంఘం అధ్యక్షులు సందెల మల్లహల్ రావు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు పట్నం నరేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో వెలమ సంఘం కమిటీ అధ్యక్షులు సందెల మల్లహల్ రావు ఉపాధ్యక్షులు చింతనూరి బీమరావు ప్రధాన కార్యదర్శి గోపాటి సురేందర్ రావు క్యాషియర్ ఎన్నమనేని రత్నాకర్ రావు ప్రచార కార్యదర్శి జలగం సాగర్ రావు మరియు తాజా మాజి సర్పంచ్ మునుగోటి లక్ష్మన్ రావు, మాజి వార్డు మెంబెర్ గోపాటి నరేందర్ రావు మాజి కో ఆప్షన్ మెంబెర్ తక్కళ్లపెల్లి వెంకట్ రావు మరియు వెలమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.అనంతరం గ్రామ దేవతల పోచమ్మ తీర్తాలు వెంకటేశ్వరా స్వామి తీర్థాలు ఘనంగా నిర్వహించారు



# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం

**చండూరు/చౌటుప్పల్ జూన్ 4 (సమయజ్యోతి):**

మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పత్రాలను అందజేయడం జరిగింది. వీరితోపాటు జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## - రంగినేని శ్రీనివాస్ రావు

**నాగర్ కర్నూల్ జూన్ 4, సమయజ్యోతి**

భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి రంగినేని శ్రీనివాస్ రావు ,ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు. లింగాల మండలం అవుసలికుంట గ్రామంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ రావు సూచించారు.భూభారతి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు , భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు.దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు రైతులు సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును శ్రీనివాస్ రావు పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు.భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న.. మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు ,రెవెన్యూ అధికారులు డిప్యూటీ ఎమ్మార్వో కృష్ణయ్య , జూనియర్ అసిస్టెంట్ సతీష్ నాయక్, సతీష్, రమేష్ సర్వేయర్ రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



## తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల హెల్త్ బులెటిన్ విడుదల చేసిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

తిప్పాపూర్ గోశాలలో అనారోగ్యంతో ఉన్న కోడెలు వెటర్నరీ వైద్యులు అందించే చికిత్సకు స్పందిస్తున్నాయని, కొన్ని పశువుల యాక్టివ్ అయ్యాయని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అకాల వర్షాలు అనారోగ్య పరిస్థితుల కారణంగా తిప్పాపూర్ లోని గోశాలలో మొదటి రోజు 8 కోడెలు రెండవ -రోజు మ 5 కోడెలు ,మూడవ రోజు 4 కోడెలు, సోమవారం మరో 3 పశువులు, మంగళవారం 6 పశువులు మరణించడం జరిగిందని, బుధవారం నాడు ఒక పశువు మృత్యువాత చెందిందని మొత్తం గోశాలలో ఇప్పటి వరకు 26 పశువులు చనిపోయినట్లు జిల్లా పశు సంవర్ధక అధికారి తెలిపారు. గోశాలలో ఉన్న 1300 పశువులలో ప్రస్తుతం మొత్తం 14 పశువులు అనారోగ్యంతో బాధపడుతున్నాయని, వీటికి వెటర్నరీ డాక్టర్లు వైద్యం అందిస్తున్నట్లు, వైద్యానికి పశువుల స్పందిస్తున్నాయని కొన్ని యాక్టివ్ గా తిరుగుతున్నట్లు తెలిపారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.



## ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను వాయిదావేయాలి

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**

ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను వాయిదా వేయాలని కోరుతూ పి ఆర్ టి యు టి ఎస్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలోజిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ కి వినతిపత్రం అందజేసి, ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను వాయిదా వేయాలని కోరడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయడానికి మరియు విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచుకొనడం కొరకు ఈ వేసవి సెలవులలో అన్ని మేనేజ్మెంట్లలోపనిచేస్తున్నా ఉపాధ్యాయులకు రాష్ట్రం ,జిల్లా, మండల స్థాయి వరకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి పాఠశాలల బలోపేతం కొరకు కృషి చేసిందని గుర్తు చేస్తూ,, ఇటువంటి సందర్భంలో ఒకవైపు బడిబాట షెడ్యూల్ ను ఈనెల ఆరో తారీకు నుండి , 19వ తారీకు వరకు ప్రకటించి, పాఠశాలలను బలోపేతం చేయండి అని రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చిందని, ఇదే సందర్భంలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసే ప్రక్రియ 13వ తారీకు లోపు పూర్తి చేయాలని మరొక ఉత్తర్వులను ఇచ్చి ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను,విద్యార్థులను గందరగోళానికి గురి చేస్తున్నది. బడిబాట షెడ్యూలు పూర్తయి తేనే పాఠశాలల బలోపేతం కొరకు, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడం కొరకు ఎక్కువ అవకాశం ఉంటుంది కాబట్టి, పాఠశాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని బడిబాట షెడ్యూల్ పూర్తయిన అనంతరం ,అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం మాత్రమే ఈ యొక్క ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను చేపట్టాలని, అప్పటివరకు ఎలాంటి సర్దుబాటు ప్రక్రియ చేపట్టకుండా వాయిదా వేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ ని ,పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్‌రెడ్డి కోరడం జరిగింది..అంతేకాకుండా గత విద్యా సంవత్సరంలో సర్దుబాటు చేసిన ఉపాధ్యాయులను డిప్యూటేషన్ మీద వేరువేరు పాఠశాలలోకి పంపించిన సందర్భంలో గత విద్యా సంవత్సరం పూర్తయినప్పటికీ,వారు చివరి రోజున తిరిగి వారి సొంత పాఠశాలల్లోకి చేరేలా ఉత్తర్వులు ఇవ్వలేదు,అంతేకాకుండా వారిని అదే పాఠశాలలో కొనసాగేలా సందేశాలు పంపడంతో, వారంతా అదే పాఠశాలలో కొనసాగుతున్నారు.. ఆయా పాఠశాలల్లోని విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం డిప్యూటేషన్ మీద వెళ్లినటువంటి ఉపాధ్యాయులను రిలీవ్ చేస్తూ, వారిని వారి పూర్వపు పాఠశాలల్లో బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల ఎన్రోల్మెంట్ను పెంచడానికి కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్



కోరారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుసుమ కృష్ణమోహన్ మంత్రి లింగమూర్తిలతో పాటు భూపాలపల్లి మండల అధ్యక్షుడు కొండపర్తి హరిప్రసాద్ లతోపాటు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లో నాణ్యతమైన విద్య అందుతుంది జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ జూన్ 4 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని భూ భారతి అవగాహణ సదస్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో నాణ్యత మైన విద్య అందుతుంది అని ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థులకు విద్య అందుతుంది అని ప్రైవేట్ పాఠశాల లోని ఉపాధ్యాయుల కన్న ప్రభుత్వ పాఠశాల ఉపాద్యాయులు అర్హత కలిగిన వారు ఉన్నారు అని పరీక్షలు పాస్ ఉపాద్యాయులు ఉన్నారని అన్నారు .ప్రైవేట్ పాఠశాలకు మీ పిల్లలను పంపించ వాదు అని పేర్కొన్నారు ప్రైవేట్ పాఠశాలకు మీ పిల్లలను పంపించి డబ్బులు వృద చేసుకోవద్దు అని పేర్కొన్నారు ఈ కార్య క్రమం లో ఉప తహాశీల్దార్ హరిలాల్ గిర్ధవరి నూర్ సింగ్ ప్రజలు పాల్గొన్నారు



## ప్రతిరోజు ఆదిలాబాద్ నుండి నాగపూర్ కి బస్సు.- డిపో మేనేజర్ జి ప్రతిమా రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్**

జూన్ 5,నుండి ప్రతిరోజు అదిలాబాద్ నుండి నాగపూర్ కి సాయంత్రం 4 గంటలకు ఎక్స్ప్రెస్ సర్వీస్ ప్రారంభిస్తున్నామని,ఈ బస్సు ఆదిలాబాద్ నుండి సాయంత్రం 4 గంటలకు నాగపూర్ కి బయలుదేరి రాత్రి 10 గంటలకు చేరుకుంటుందని మరియు తిరిగి నాగపూర్ నుండి ఉదయం 6 గంటలకు బయలుదేరి ఉదయం10 గంటలకు ఆదిలాబాద్ చేరుకుంటుందని,ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బుధవారం ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ జి ప్రతిమా రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.




## ఆత్మగౌరవానికి ప్రతీక సొంత ఇల్లు

### నిరుపేద వారి చిరకాల స్వప్నం సాకారం దిశగా ఇందిరమ్మ ఇండ్లు

### ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఫస్ట్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక సొంత ఇల్లు ఈ చిరకాల స్వప్నం సాకారం దిశగా ప్రజా ప్రభుత్వం సహకారంతో అడుగులు వేగంగా పడుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. లబ్దిదారులకు ఇసుక ఉచితంగా అందిస్తోంది ప్రభుత్వం. మొదటి దఫాలో ఇండ్లు పూర్తి చేసుకుంటున్న వారి బ్యాంకు ఖాతాల్లో రూ. కోటికి పైగా మంజూరు చేసి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నది.ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానంలో నిలిచింది.సొంత ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరి చిరకాల స్వప్నం. ఈ కల సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసింది. మొదటి విడుతలో ఇంటి స్థలాలు ఉన్న వారికి రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశల్లో అందజేస్తున్నది. 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుంది. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందు తుంది. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి.లినిర్మాణాలకు ఇసుక ఉచితంఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. నిర్మాణానికి అవసరమైన ఇసుక అందుబాటులో పెట్టి ఉచితంగా అందిస్తుంది. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి/ మున్సిపాలిటీల పరిధిలో వార్డు ఆఫీసర్స్ తమ తహసీల్దార్ దృష్టికి ముందస్తుగా తీసుకెళ్లాలి. ఇసుక ఉచితం.. రవాణా ఛార్జీలు నిర్మాణదారులు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే సిమెంటు, స్టీల్ ధరలు తగ్గించాలని ఆయా కంపెనీల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తోంది. దీంతో లబ్ధిదారుల నిర్మాణ ఖర్చు మరింత తగ్గనుంది. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మా ద్వారా లక్ష రూపాయల రుణం అందించే ఏర్పాట్లు చేసింది.లి11 మండలాల్లో మోడల్ హౌస్ లురాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇండ్ల నిర్మాణం, గదులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ముందుగా జిల్లాలోని ఆయా చోట్ల మోడల్ హౌస్ లు నిర్మించాలని ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలోని 11 మండలాల్లో మోడల్ నిర్మాణాలను మొదలు పెట్టారు. గృహ నిర్మాణ శాఖా అధికారులు. ఆయా ఇండ్లు తుది దశకు చేరుకున్నాయి.లికోటి 36 లక్షలకు పైగా సాయం మంజూరుజిల్లాకు మొదటి విడుత కింద 1061 ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి అయింది. వీటిలో బేస్మెట్ లెవెల్ లో 105, రూఫ్ లెవెల్ లో 31లో ఉన్నాయి. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని ఎవరి ప్రమేయం లేకుండా జమ చేసింది.లిఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో జిల్లా ఫస్ట్..ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాకు మంజూరైన 7862 ఇండ్లకు గాను 7828 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 3608 ఇండ్లు, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్-1,2 లో కలిపి 820 ఇండ్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి, మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్-1,2లో 805 ఇండ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కలెక్టర్





పంపిణీ చేశారు. ఇటీవల కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ లో నిర్వహించగా, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు హాజరై ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను అభినందించారు. లిరాష్ట్ర ప్రభుత్వం అందించే సాయంతో ..లికత్తెర లక్ష్మి, 8వ వార్డ్ పెద్దూర్, సిరిసిల్ల మున్సిపాలిటీ.చాలా ఏండ్లుగా సొంత ఇల్లు కట్టుకోవాలి అనేది చూస్తున్న. మాకు రేకుల ఇల్లు ఉండేది. ఇల్లు కట్టుకునే పరిస్థితి లేక ఆగినం. రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయంతో నేను ఇల్లు కట్టుకుంటున్న. బేస్మెంట్ కట్టిన లక్ష రూపాయలు నా బ్యాంక్ ఖాతాలో పడ్డయి. సీఎం రేవంత్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు.లిరెండు లక్షలు పడ్డయి..లిద్యావ సూర్యమ్మ, వెంకటాంపల్లి, వేములవాడ మండలం.నా గూనల ఇల్లు కూలింది. మస్తు ఇబ్బంది పడ్డం. శీనన్నను కలిసి ఇల్లు అడిగినం. ఇందిరమ్మ ఇల్లు ఇప్పించిండు. ముగ్గు పోసి.. కట్టుకుంటున్న. బేస్ మీట్ అయి, గోడలు లేసినయి. నా బ్యాంక్ అకౌంట్ల రెండు లక్షల రూపాయలు పడ్డయి. నా ఇల్లు కట్టుకునేందుకు సాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కృతజ్ఞతలు.

పైరవీ అవసరం లేదు:
కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,
నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరి పైరవీ అవసరం లేదు. నాలుగు దశల్లో లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమవుతుంది. వీటి కోసం ఎవరినీ సంప్రదించవద్దు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణదారులకు పూర్తి సహకారం అందిస్తాము. ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తిచేసుకుని రానున్న దసరా దీపావళి పండుగలను నూతన గృహాలలో జరుపుకోవాలని లబ్ధిదారులను కోరుతున్నాను లిప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలిలిప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలి. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల పర్యటనలో జిల్లాకు అదనంగా 1750 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. దీంతో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే అవకాశం వచ్చింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కౌట్లు, భూమి పూజా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో బుధవారము ఎంపీడీవో బిర్ల బీరయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి, ఏఎంసి చైర్మన్ తలారి రాణి నర్సింహులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కౌట్లు, భూమి పూజ నిర్వహించారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి బాల కిషన్, కాంగ్రెస్ నాయకులు గజ్జల రాజు, కొప్పు రమేష్, ఆరుట్ల రాజు, కరెడ్ల కొండల్ రెడ్డి, ఆంజనేయులు, బాల్రెడ్డి, భాను, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇల్లు నిర్మాణం పై వాగ్వాదం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మున్సిపాలిటీలోని 1వ, వార్డు రాంనగర్ లో ఇంటి నిర్మాణం వివాదంగా మారింది. ఇంటి స్థల యజమాని బోయ పార్వతమ్మ పాత ఇంటి స్థలం లో నూతనంగా ఇల్లు నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. నిర్మాణం పనులు చేపట్టిన డ్రైనేజీ కాల్వలో పిల్లర్లు వేసి నిర్మాణం చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ రవి బాబు జెసిబి తో మున్సిపాలిటీ సిబ్బందిని వెంటబెట్టుకుని పోయి గడ్డపారతో పిల్లర్లను ధ్వంసం చేయడానికి ప్రయత్నించడంతో ఇంటి యజమాని కమిషనర్ మధ్య వాగ్వాదం జరిగింది. 1994 లో పార్వతమ్మ తండ్రి చిన్న కథలన్న అయన తమ్ముడు హన్మంత్ తో 42ఐ 20.6 ఫిట్ల గల ఇంటిని 22,వేల రూపాయలకు కొనుగోలు చేశారు. కాలక్రమేనంగా ఆ ఇల్లు పడిపోయిందని అన్నారు. మా నాన్న కొనుగోలు చేసిన స్థలం లో ఇంటి నిర్మాణ పనులు చేస్తుంటే పనులను అడ్డుకొని మాకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇంటి యాజమని పార్వతమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. ఇంటి పనులను కమిషనర్ అడ్డుకున్నారు. దీంతో స్థల యజమాని, మున్సిపల్ కమిషనర్ మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది.ఈ సందర్భంగా స్థల యజమాని పార్వతమ్మ మాట్లాడుతూ ఈ స్థలంపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లేనప్పటికీ అప్పటి గ్రామపంచాయతీ పర్మిషన్, ప్రస్తుతం మున్సిపాలిటీ అసెస్మెంట్ నెంబర్ వచ్చిందని ఇదే నెంబర్ పై మున్సిపాలిటీ ఇంటి పన్ను కూడా నాలుగు సంవత్సరాలుగా చెల్లిస్తున్నట్టు ఆమె పేర్కొంది.తమ ప్లాటు స్థలంలోనే తాము లేని సమయంలో కాంట్రాక్టర్ మా స్థలం లో కాల్వ ను నిర్మించరని ఆమె తెలిపారు. ప్రస్తుతం కమిషనర్ సూచన మేరకు పనుల నిలిపివేసిన పిల్లర్లను పడగొడతామని చెప్పడం సరికాదని ఆమె ఆవేదన వ్యక్తం



చేసింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవిబాబును సమయ జ్యోతి న్యూస్ ప్రతినిధి వివరణ కోరగా అనుమతి లేకుండా డ్రైనేజీ కాలువలో జరిపి పిల్లర్లు నిర్మిస్తున్నందుకే అక్కడి పనులను నిలిపి చేసినట్టు పేర్కొన్నారు.ఇంటి నిర్మాణం పనులను నిలిపివేయవద్దని ఎమ్మెల్యే పి ఏ తనకు పదే, పదే రెండు రోజులుగా ఫోన్ చేసి ఇంటి నిర్మాణ పనులను అడ్డుకోవద్దని అడ్డుకుంటే బాగోదని అంటున్నారని కమిషనర్ తెలిపారు. నేను ఎవ్వరికి భయపడనని అయన అన్నారు. నాకు ఎవరు ఫోన్ చేసినా నా విధులు నేను నిర్వహిస్తానని తెలిపారు. ఏదేమైనా ఇంటి స్థల నిర్మాణ వివాదంగా మారడంతో పట్టణం లో పలువురు చర్చించుకుంటున్నారు.

# మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలి

**ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి**

**టీఫా స్కాన్ మిషన్ కొనుగోలు అంశాన్ని పరిశీలించాలి**

**హుజురాబాద్ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ వెంటనే ప్రారంభించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సందర్శన**

**కరీంనగర్ సమయజ్యోతి**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మానవతా దృక్పథంతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. డయాలసిస్ కేంద్రం, ఐసీయూ, వార్డులు, ఓపి విభాగం సందర్శించారు. నవజాత శిశువుల వార్డు సందర్శించి పిల్లలకి వచ్చిన సమస్యల గురించి తెలుసుకున్నారు. లేబర్ రూమ్, వార్డులు పరిశీలించి గర్భిణీ బాలింతలతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను, సాధారణ ప్రసవం ప్రాధాన్యతను అక్కడి మహిళలకు వివరించారు. ఇతర వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు.

అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆస్పత్రిలో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది ఖాళీల వివరాలు సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ఆప్తమాలజిస్ట్, రేడియాలజిస్ట్, డెంటిస్ట్ వంటి విభాగాల వారీగా ఓపి సంఖ్యను పరిశీలించారు. నెలవారి నివేదికలను సమీక్షించారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ దుకాణాల్లో వేల రూపాయలు ఖర్చుతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేయడం దురదృష్టకరమని అన్నారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. నవజాత శిశువులు, పిల్లల సేవల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ క్యాంపును వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. మెప్మా, ఐకెపి సిబ్బంది ద్వారా ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల పట్ల మహిళలకు అవగాహన కల్పించి క్యాంపును సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా సుమారు 50 వేల రూపాయల ఖరీదు చేసే 47 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయం మహిళల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు. 108 సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. అవసరమైన సౌకర్యాలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. అంతకుముందు ఆసుపత్రి ఆవరణలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డి సి హెచ్ చంద్రశేఖర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నారాయణరెడ్డి, ఆర్ఎంవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో చందు, ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పాల్గొన్నారు.





# టీజీఎస్ ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ గా బొడ్డు రాజు

**కరీంనగర్ సమయజ్యోతి**



కరీంనగర్: టిజీఎస్ ఆర్ టి సి కరీంనగర్ స్టాండింగ్ కౌన్సిల్ గా న్యాయవాది బొడ్డు రాజును నియమిస్తూ ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ కు చెందిన న్యాయవాది బొడ్డు రాజు టీ జి ఎస్ ఆర్ టి సి కి సంబంధించిన కేసులు వాదించేందుకు ఈ పదవిలో సంవత్సర కాలం పాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా న్యాయవాది బొడ్డు రాజు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనకు ఈ పదవి అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, తన నియామకానికి సహకరించిన టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కి, స్టేట్ జాయింట్ కన్వీనర్ భూక్య రజనీష్ కి, కరీంనగర్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ కళ్లేపల్లి లక్ష్మయ్య కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన న్యాయవాదికి సరైన గౌరవం దక్కిందని బొడ్డు రాజు తెలిపారు.

# ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కరీంనగర్ అర్బన్ ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు, పట్టించుకోని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ సమయజ్యోతి**



డిసెంబర్ 2023 వ సంవత్సరంలో ఇచ్చిన కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రము అర్బన్ ఎమ్మార్వో ఆఫీస్ లో ఇచ్చి 17 నెలలు గడుస్తున్న ఇంతవరకు సర్టిఫికెట్ ఇవ్వకపోగా దానికి సంబంధించిన మేము పెట్టిన ఒరిజినల్ పేపర్స్ ఇవ్వమని అడిగితే మాకు తెలియదు , ఎవరికైనా చెప్పుకో అని ఇష్టం వచ్చినట్లుగా సమాధానం చెబుతున్నారు.. అంతేకాక చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇస్తే ఆఫీసులో పొడగట్టడమే కాకుండా మరల రీప్రింట్ తీసుకువచ్చిన కూడా నెలలు గడిచిన ఇష్యూ చేయడం లేదు. మరలా వెళ్లి అడిగితే ఒకరిపై ఒకరు చెప్పుతున్నారే తప్ప సరైన సమాధానం ఇవ్వడం లేదు. వీటిపై జిల్లా కలెక్టర్ గారికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన కలెక్టర్ మేడం గారు స్పందించడం లేదు. ఆఫీసులో కొంతమంది చేతివాటం సాగిస్తున్న కూడా చూసి చూడనట్టుగా వదిలి వేస్తున్నారు..మరి వీరిపై ఎవరు చర్య తీసుకోవాలి.. సామాన్యుల పరిస్థితి ఏమిటి. చెప్పులు అరిగేలా తిరిగినా కూడా కనికరం లేని అర్బన్ ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు.. తెలంగాణ వస్తే ప్రజల బతుకులు మారుతాయి అనుకుంటే ఇంకా అధ్వానంగా అవుతున్నాయి తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నది. ఏ రాజకీయ నాయకులైన ఆర్బాటలకే మొదలవుతున్నారు తప్ప నిరుద్యోగులను పట్టించుకోకుండా ఇవి చేస్తాం అవి చేస్తామని ప్రగల్ బాలే పలకడమే తప్ప ఏమి చేసింది లేదని , వీరికి తోడు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు కూడా వత్తాసు పలుకుతూ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు.. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని ఎమ్మార్వో ఆఫీస్ లు , తనిఖీ చేసి సరైన ప్రభుత్వ అధికారులను నియమించాలని %=×% రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు..

# రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో ముడుమాల పాఠశాల ఖ్యాతి

**కృష్ణ సమయజ్యోతి**

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం, ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ లో 324 మంది ఎంఈఓ ట్రైనింగ్ లో 18జిల్లాల నుండి 324 మంది ఎంఈఓ పాల్గొన్నారు.అందులో భాగంగా ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో గత విద్యా సంవత్సరం జరిగిన పాఠశాల అభివృద్ధి, విద్యావ్యవస్థ పటిష్టత, గ్రామ ప్రజల, విద్యార్థుల తల్లిదండ్రుల, దాతల సహాయ సహకారాలు, స్వచ్ఛంద సేవా సంస్థల విరాళాలు, పూర్వ విద్యార్థుల సహాయం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మద్దతు,విద్యాభివృద్ధి ని ఆర్జెడి విజయలక్ష్మి ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ గాజర్ల రమేష్ సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ వివరించారు.మరొక్కసారి మన ముడుమాల, కృష్ణ మండల ఖ్యాతిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్ళన CHM, MEO, SOs, AMO, DEO, & Collector కు కృతజ్ఞతలు తెలిపారు.



# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు వెనువెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**హుజురాబాద్ సమయజ్యోతి**

జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం హుజురాబాద్ మండలం కనుకులగిద్దె గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామ రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని అన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పక్కాగా రికార్డు నమోదు చేయాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. కనుకుల గిద్దె గ్రామానికి చెందిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. సమస్యల వారీగా అర్జీలను విభజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, తహసిల్దార్ కనకయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# కరీంనగర్ మున్సిపల్ డివిజన్ల డిలిమిటేషన్‌పై అనేక డౌట్స్ !

**ఇంటి నంబర్లు , హద్దుల పై స్పష్టత ఇవ్వాలి...**

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...**

**కరీంనగర్ సమయజ్యోతి**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల డిలిమిటేషన్ పై అనేక డౌట్స్ ఉన్నాయని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ లో లోగోడ ఉన్న 60 డివిజన్లను 66 డివిజన్లుగా విభజిస్తూ రూపొందించిన ముసాయిదా పై అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఇంటి నెంబర్లు , హద్దుల విషయంలో ప్రస్తుతం రూపొందించిన ముసాదాలో ఇంటి నంబర్లు , హద్దులు ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేశారో అర్థం కాకుండా గందరగోళంగా ఉందన్నారు. అందుకే మున్సిపల్ అధికారులు రూపొందించిన ముసాయిదా జాబితా పై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డివిజన్ల విభజన మొదలుకొని, కొన్ని డివిజన్లో అత్యల్పంగా , మరికొన్ని డివిజన్లో అధికంగా ఓటర్లను ఎందుకు చూపెట్టారో వివరించాల్సిన అవసరం ఉందన్నారు . డివిజన్లో విభజన , ఓటర్ల సంఖ్య పై శాస్త్రీయంగా జరిగిందా అనే విషయంపై ప్రజలందరికీ అనుమానాలు ఉన్నాయని , దీన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపైనే ఉందన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని నగర ప్రజలందరికీ ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

**కృష్ణ సమయజ్యోతి**

మండల పరిధిలోని గుడేబల్లూర్,టై రోడ్డు,శ్రీరామ ట్రేడర్స్, ఆగ్రో రైతు సేవ కేంద్రం మరియు వరలక్ష్మి ట్రేడర్స్ లను బుధవారం ఎస్సై నవీద్,ఏఓ సుదర్శన్ గౌడ్ తనిఖీలు నిర్వహించారు. ఎరువుల, విత్తనాలు స్టాక్ ను పరిశీలించారు.ఈ సదర్భంగా వారు డీలర్లు %వీ=%ా ధరలకు విత్తనాలు అమ్మాలని, కొనుగోళ్ళు తరువాత రైతులకు తప్పకుండా రసీదులు ఇవ్వాలని, మండలం లోని రైతులకు సరిపడా విత్తనాలు మరియు ఎరువులు అందుబాటులో ఉంచాలని,తెలిపారు.ఎరువుల దుకాణాల యజమానులు ఎరువులు, విత్తనాలకు సంబంధించిన వివరాలు వాటి ధరలు షాప్ ముందు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.లూజు విత్తనాలు అమ్మకూడదని, నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.



# ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో అవసరం

**సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జూన్-04 సమయజ్యోతి**

ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో అవసరమని పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉచిత వేసవి వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయి అన్నారు. విద్యార్థులను సెల్ ఫోన్ లకు అతుక్కు పోకుండా క్రీడలు దోహదపడతాయన్నారు. ప్రతి సంవత్సరం ఇలానే ఉచిత వేసవి వాలీబాల్ క్రీడా శిక్షణా శిబిరం ఏర్పాటు చేసి క్రీడలను విద్యార్థుల బంగారు భవిష్యతుకు పునాదులు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ శ్రవణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు..



# ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న భారత జవానుల కు ఘన సన్మానం

**సమయజ్యోతి నర్సింహులపేట జూన్ 4**

మహబూబాబాద్ జిల్లా ఆపరేషన్ సిందూర్ యుద్ధం'లో భాగంగా సైనికులు చూపిన తెగువకు నరసింహులపేట పోలీస్ ఎస్సై మాలోత్ సురేష్ ఆధ్వర్యంలో ఘన సన్మానం మండల కేంద్రానికి చెందిన ఊదరి యాకయ్య జవాన్,గుండగాని నాగరాజు జవాన్,లకు పోలీస్ స్టేషన్ లో ఘన సన్మానం నిర్వహించిన పోలీసులు అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి జవానులతో అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ ఈ కార్యక్రమంలో నరసింహుల పేట మండల ప్రజలు పాల్గొన్నారు



# కెసిఆర్ పాలన నాటి అభివృద్ధి ఏదీ

## మాజీమంత్రి వేముల విమర్శలు

**నిజామబాద్,జూన్4(సమయజ్యోతి):**

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ నాటి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్లలె ప్రగతికార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశానికి ఆదర్శంగా కెసిఆర్ కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. విద్యుత్, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేసిన ఘనత దేశంలో కెసిఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకే సీఎం కేసీఆర్ పల్లెప్రగతికి రూపకల్పన చేశారన్నారు. కాళేశ్వరంతో గోదావరి జలాలను మళ్లిస్తే ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. దీనికితోడు కెసిఆర్‌పై విచారణకు పూనుకోవడం సరికాదన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ.. తెలంగాణకు చేసిందేమీలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పల్లె, పట్టణాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి జరిగిన ఆభివృద్ధిని చూస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి చేసిందేమీ లేదని అన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారని, అది చూసి ఓర్వలేకే ఇప్పుడుకాంగ్రెస్ కూడా నిందలు మోపుతోందని అన్నారు. తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలతో, ఆ పార్టీ నేతలతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని మండిపడ్డారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటంచేసి తెలంగాణ సాధించిన కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా, అన్ని రంగాల్లో దిక్సూచిలా నిలిపారని ఎమ్మెల్యే వేములప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచారని తెలిపారు. ఎందరో యువకులు తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు సమైక్యపాలకులకు ఎదురొడ్డి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ సిద్ధించాక కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకుని జనరంజక పాలన అందించారన్నారు. రైతుబంధు, మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబీమా లాంటి పథకాలను మీరు కూడా అమలు చేయండి అంటూ కేంద్రం, ఇతర రాష్ట్రాలకు సూచించే స్థాయికి తెలంగాణను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమపాళ్లలో తీసుకెళ్లారని తెలిపారు. ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందింది అనడానికి మూడు కొలమానాలు ముఖ్యమని, అవి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ పెరుగుదల, విద్యుత్ వినియోగం అని చెప్పారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో చేసింది శూన్యమని అన్నారు. నిత్యం కెసిఆర్‌ను తిట్టి పోయడానికే సమయం కేటాయిస్తున్నారని మండిపడ్డారు.



# భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం

## దౌత్యపరంగా ఇదో పెద్ద దెబ్బే అంటున్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ,జూన్4సమయజ్యోతి:**

అనూహ్యంగా జి-7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోడీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇ÷-దుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది.కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు- ప్రపంచం ఎదుర్కొంటు-న్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది. ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు- జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు- బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటు-న్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు- ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

# కవిత లేఖ వెనక కెసిఆర్ వ్యూహం

## అటెన్షన్ డైవర్ట్ చేయడానికే అన్న కొండా

**హైదరాబాద్,జూన్4(సమయజ్యోతి):**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన లేఖ రాజకీయ డ్రామా మాత్రమేనని, దీని వెనుక అసలు స్కెచ్‌ను మాజీ సీఎం కేసీఆరే తయారుచేశారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఈ డ్రామా ద్వారా కవిత మీడియా దృష్టిని ఆకర్షించగలిగిందని, హెడ్‌లైన్లలో నిలవడమే లక్ష్యంగా ఇది సాగించబడిందని వ్యాఖ్యానించారు. కవిత తన ఉద్దేశాన్ని సాధించగలిగింది. బీఆర్ఎస్ ప్రజాదరణ కోల్పోతుండటంతో దృష్టి మళ్లించేందుకు ఇది వ్యూహాత్మకంగా తయారుచేసిన స్క్రిప్టు అని అన్నారు. ఇది పూర్తిగా ట్రాష్ డ్రామా. కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచే ఈ స్కెచ్‌లన్నీ జరుగుతున్నాయని కొండా తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ కుటుంబం రాజకీయాల్లో ప్రొఫెషనల్. అవసరమైతే కాళ్లు పట్టుకుంటారు, లేకపోతే జుట్టు పట్టి తన్నేస్తారు. ఇదే వారి రాజకీయం, అని ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్-బీజేపీ కలయికపై వస్తున్న ఊహాగానాలను కొండా ఖండించారు. 'కేసీఆర్ కుటుంబ సభ్యులు బీజేపీ వద్దకు వస్తే గేట్ వద్దే తన్ని తరిమేస్తాం,' అని మండిపడ్డారు. రాజకీయాల్లో సమీకరణాలు మారినా కొన్ని విలువలు మారవని స్పష్టం చేశారు. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో సె-టైర్లు వేసిన కొండా.. 'కేసీఆర్‌కు కుటుంబమే ప్రథమం, పార్టీ రెండవది, తెలంగాణ చివరిది,' అని అన్నారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భాన్ని గుర్తు చేస్తూ, కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ అప్పుడే పొత్తు పెట్టు-కుందని ఆరోపించారు. మేమైతే కవితను అరెస్ట్ చేశాం. మరి కాంగ్రెస్ ప్రభుత్వాలు కేసీఆర్, కేటీఆర్‌ను ఎవరినైనా అరెస్ట్ చేశాయా అని సూటిగా ప్రశ్నించారు.

# ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

## ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం

**హైదరాబాద్,జూన్4(సమయజ్యోతి):**

తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు-చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు- చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు- వెల్లడించారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు- అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవుతోందనీ, ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు. ఈ ఘటనకు కారణమైన డైయట్‌ను పర్యవేక్షించే కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తికరంగా లేనందున అతని కాంట్రాక్టును రద్దు చేసినట్టు- మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ఘటనపై సమగ్ర విచారణ కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమిం చామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇక ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన వ్యక్తి కరణ్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు- మంత్రి పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి కోణంలో ఈ ఘటనపై ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషితాహారం ఘటనలో మంగళవారం ఒక రోగి మృతి చెందడంతో పాటు- 70 మంది అస్వస్థతకు గురయ్యారు. బుధవారం కూడా పలువురు రోగులు డయేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వీరిలో 18 మందిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కలుషితాహార ఘటనపై ఎర్రగడ్డ ఆసుపత్రిలో డీఎంఈ, డీఎంహెచ్‌వో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. తాగునీరు కలుషితమైందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపారు.

# 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ

## అప్పడే కులగణన కూడా జరిగే అవకాశం

## కేంద్ర అధికార వర్గాల వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్4(సమయజ్యోతి):**

దేశవ్యాప్త జనగణన ఎప్పుడు నిర్వహిస్తారోనన్న ఎదురుచూపులకు తెరపడనుంది. జనగణనపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం సన్నద్ధమవుతోంది. 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కింపు జరగనుందని కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు కులగణన కూడా నిర్వహించనున్నట్లు తెలిపాయి. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరఖండ్, లద్దాఖ్‌లతో పాటు- కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం 2026 అక్టోబర్ ప్రారంభంలోనే లెక్కింపు మొదలుపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఈ జనాభా గణన రెండు దశల్లో నిర్వహించనున్నారు. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులాలను లెక్కించి జాబితా రూపొందించనున్నారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షణలో జనాభా లెక్కలు నిర్వహిస్తారు. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరి సారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు నిర్వహిస్తారనేదాని పైనా స్పష్టత లేకుండా పోయింది. సరైన సమయంలో నిర్వహిస్తామని 2024లో ఓ సందర్భంలో కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. 16 ఏళ్ల తర్వాత తొలిసారి జనాభా గణన నిర్వహించనున్నారు. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు- తెలుస్తోంది.

# ట్రావెల్స్ బ్యాగులో మహిళ మృతదేహం

## హత్యచేసి పడేసినట్లు పోలీసుల గుర్తింపు

**మేడ్చెల్,జూన్4(సమయజ్యోతి):**

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాచుపల్లి పియస్ పరిధిలో దారుణం చోటు- చేసుకుంది. విజయదుర్గ ఓనర్స్ అసోసియేషన్ కాలనీ నిర్మానుష్య ప్రాంతంలో బ్యాగులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది.. బ్యాగ్ నుంచి దుర్వాసన వస్తుందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతురాలు వయసు 25 నుంచి 35 సంవత్సరాలు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మెరూన్ కలర్ పంజాబీ డ్రెస్ తో ఉన్నట్లుగా పోలీసులు తెలిపారు. మృత దేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంలు రంగంలోకి దిగాయి. మృతురాలి ఆచూకీ, హత్య చేసిన వారి వివరాల కోసం దర్యాప్తు చేపడుతున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు పుస్తాకాల పంపిణీ

## జూన్ రెండో వారానికి పంపిణీ పూర్తి

## ఇంటర్ బోర్డు ప్రకటన

**హైదరాబాద్,జూన్4(సమయజ్యోతి):**

విద్యార్థులకు పుస్తకాల పంపిణీపై ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠ్య పుస్తకాల ముద్రణ, పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయిందని తెలిపింది. మొదటి సంవత్సర విద్యార్థులకు తెలుగు అకాడమీ ద్వారా పాఠ్య పుస్తకాల ముద్రణ పూర్తయిందని వెల్లడించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పుస్తకాల పంపిణీ ఇప్పటికే ప్రారంభం కాగా, జూన్ మొదటి వారంలో పంపిణీ పూర్తి అవుతుందని స్పష్టం చేసింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పుస్తకాల ముద్రణ తుది దశలో ఉందని పేర్కొంది. జూన్ మొదటి వారంలోపుగా ముద్రణ పూర్తవుతుందని.. 2024-25 సంవత్సరానికి వినియో గించగా మిగిలిన పుస్తకాలను అవసరమైన చోట్ల పంపిణీ చేస్తున్నామని తెలిపింది. జూన్ మధ్య నాటికి 100 శాతం పుస్తకాల పంపిణీ పూర్తి చేస్తామని.. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేసింది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ కాలేజీలు సోమవారం తెరుచుకోనున్నాయి. ఈ ఏడాది నుంచి విద్యా సంవత్సరం సమయాల్లో ఇంటర్ బోర్డు మార్పులు తీసుకొచ్చింది. ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండగా ఈ ఏడాది ఏప్రిల్ 1నే ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుంచి 23 వరకు తరగతులు నిర్వహించి, ఆపై వేసవి సెలవులు ఇచ్చారు. తిరిగి 2025-26 విద్యా సంవత్సరం పునఃప్రారంభం కానుంది. ఈ సంవత్సరం నుంచే కొత్తగా ఎంబైపీసీ చదివే అవకాశం విద్యార్థులకు కల్పించారు.

# పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ


## వేములవాడ కోడెల మృతి దారుణం

## ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట,జూన్4(సమయజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీకి పాలన చేతగావడం లేదని ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. వేములవాడలో కోడెల మృతి, ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేయడం చేతకావడం లేదని వ్యాఖ్యానించారు. ఎర్రగడ్డ మానసిక రోగులకు తగిన ఆహారం కూడా అందడం లేదని 70 మంది అస్వస్థతకు గురయ్యారని, ఈ విషయంపై ఇప్పటివరకు సీఎం నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదని మండిపడ్డారు. వేములవాడలో కోడెల మరణం కొనసాగుతుండగా ప్రభుత్వం స్తంభించినట్లే ఉంది అని వ్యాఖ్యలు చేశారు. అనేక కోడెలు గడ్డి లేక చనిపోతున్నా, ప్రభుత్వం పట్టింపు తీసుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాకు బాధ్యత అప్పగిస్తే కోడెలను కాపాడుతాం అని స్పష్టత ఇచ్చారు. ఈ మధ్యే మాపై కేసులు పెట్టడం, కమిషన్లు ఏర్పాటు- చేయడం తప్ప అసలు సమస్యలపై ప్రభుత్వాన్ని పట్టించుకోడం లేదని, నిజమైన ప్రజా సమస్యలను వదిలి మిగతా విషయాల్లో బిజీ అయ్యారని తెలిపారు. ఇక రేపటి కేబినెట్ సమావేశంలో రైతు బంధు డబ్బులను వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తీవ్రంగా పిలుపునిచ్చారు.



# రాహుల్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు

## మాజీ ఎంపి విహెచ్ హెచ్చరిక

**హైదరాబాద్,జూన్4(సమయజ్యోతి):**

ఆపరేషన్ సిందూర్‌పై దేశంయావత్తూ మోడీకి అండగా నిలిచినా,ట్రంప్ ఫోన్‌తో మోడీ లొంగిపోవడం దారుణమని మాజీ ఎంపి వి. హనుమంతరావు అన్నారు. ఇదే విషయాన్ని రాహుల్ చెప్పారని, ఆపరేషన్ సిందూర్‌ను ఎక్కడా విమర్శించలేదన్నారు. పెహాల్గాంలో 27 మంది భారతీయులను చంపిన దుర్మార్గం చర్యపై ప్రతి భారతీయుడు చాలా సీరియస్ గా ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వీ.హనుమంతరావు అన్నారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలు, ప్రధాని మోడీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చారని.. ఆ తర్వాత 9 ఉగ్రవాద స్థావరాల మీద ఆపరేషన్ సిందూర్ చేయడం జరిగిందన్నారు. అమెరికా ప్రెసిడెంట్ మోడీని లొంగిపో అన్నారని.. అమెరికా ఒత్తిడికి లొంగి ఆపరేషన్ సింధూర్ ఆపేశారని ఆరోపించారు. భారత దేశానికి చెందిన ఏ విషయంలో అయినా క్రెడిట్ మన దేశానికే రావాలని.. అమెరికా కి కాదన్నారు. తమకు భారత రక్షణ దళాల మీద అత్యంత గౌరవం ఉందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ కేవలం మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి లొంగి యుద్ధాన్ని ఆపేశారని అన్నట్లు హనుమంతరావు వెల్లడించారు. ఆయన ఎక్కడ కూడా ఆపరేషన్ సిందూర్ ని వ్యతిరేకించలేదని తెలిపారు. ఆర్మీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని చెప్పారు. అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినపుడు ఏం చేయలేకపోయారన్నారు. ఇపుడు మీ తప్పుకి రాహుల్ గాంధీని ఏజెంట్ అనడం మీ వైఫల్యమని మండిపడ్డారు. అసలు ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిందే గాంధీ ఫ్యామిలీ... ఆ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిందన్నారు. రాహుల్ గాంధీని అవమానిస్తే ఊరుకోమని హెచ్చరించారు.

# ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

## కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు

## గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత

**జోగులాంబ గద్వాల,జూన్4(సమయజ్యోతి):**

ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన -టె-ంట్లు-, కం-టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేకపోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరంగంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ- సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం-టె-నర్లు, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ- పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజెనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు- పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.



## మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి మృతి

**హైదరాబాద్,జూన్4(సమయజ్యోతి):**

మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి కన్నుమూశారు. గుండెపోటుతో బుధవారం తుదిశ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం శామీర్‌పేటలో రంగారెడ్డి అంత్యక్రియ నిర్వహించనున్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డికి ఆయన సన్నిహితులుగా ఉండేవారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక సారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. రంగారెడ్డి మృతిపట్ల వివిధ పార్టీల నేతలు సంతాపం తెలిపారు.

## టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

### 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్

**హైదరాబాద్,జూన్4(సమయజ్యోతి):**

ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటీ) పద్ధతిలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. రోజూ రెండు సెషన్లలో ఉ.9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ 9 నుంచి హాల్ టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ తెలిపింది. ఈసారి -టె-ట్‌కు 1,83,653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి ఎగ్జామ్ షెడ్యూల్ కోసం టెట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## కల్తీ లడ్డూ కేసులో వైవి సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

**తిరుమల,జూన్4(సమయజ్యోతి):**

తిరుమల శ్రీవారికి ప్రీయమైన లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిన విషయం కలకలం సృష్టించింది. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటు- చేకుంద. టిటిడి మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పిఎ అప్పన్నకు సిట్ నోటీసులు ఇచ్చింది. రెండు రోజులుగా ఆయన్ను అధికారులు విచారిస్తున్నారు. అప్పనతో పాటు- మరో అరుగురు టిటిడి అధికారులను సిట్ విచారిస్తోంది. లడ్డూ తమారీ కల్తీ కేసులో ఇప్పటికే 15 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో టిటిడికి నెయ్యి సరఫరా చేసిన డెయిరీ యజమానులు, ఉద్యోగులు ఉన్నారు.

# తెలంగాణ పౌరుషం గురించి కవిత మాట్లాడడమా?

- కాళేశ్వరం ఎక్కడ చూసి కట్టారో డాడీకి లెటర్ రాయాలి
- రాహుల్ దిగజారి మాట్లాడడం మానుకుంటే మంచిది
- బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా

**హైదరాబాద్,జూన్4(సమయజ్యోతి):**

అమెరికాలో ఉద్యోగం చేసిన కవితకు తెలంగాణ పౌరుషం ఎక్కడిదని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తమ లాంటి వారికి తెలంగాణ వాదం నేర్పించింది బీజేపీ అని.. తమకు కాకుండా ఇంకెవరికి తెలంగాణ పౌరుషం ఉంటదని అన్నారు. తమది హిందుగాళ్లు బొందు గాళ్లు అన్న రక్తం కాదని.. కవిత స్టేట్‌మెంట్ ఇచ్చే ముందు స్థాయి చూసుకోవాలని విమర్శించారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. రాహుల్ గాంధీది ఇటలీ రక్తం.. మోడీది హిందువు రక్తం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటలీ గాంధీ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని.. అమెరికా చెప్తే వినడానికి మాది పాత భారత్ కాదు ఇది కొత్త భారత్ అని తెలిపారు. రాహుల్ టి షర్ట్స్ వేసుకోవడం మాని తెలివితో మాట్లాడాలని ఎద్దేవా



చేశారు. బీఆర్ఎస్ ధర్నా చౌక్‌లు ఎత్తేసిందని.. కల్వకుంట్ల కుటుంబానికి, కవితకు ధర్నా చౌక్ లో నిలబడే అర్హత లేదన్నారు. కాళేశ్వరానికి అన్ని తానే అని అపర బ్రహ్మ కేసీఆర్ చెప్పుకున్నారు.. అపర బ్రాహ్మ అని చెప్పుకున్న కేసీఆర్‌కు కూతురు కవిత డాడీ డాడీ స్ట్రక్చర్ ఎలా నిర్మించారని మరొక్క లెటర్ రాయాలని బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ ఏ కాలేజీలో చదివారు.. ఎక్కడ సివిల్ ఇంజనీరింగ్ చేశారు? ఎన్ని ప్రాజెక్ట్‌లు చేశారు? అని ప్రశ్నించారు. తాము ఇప్పటిదాకా ఈడీ ఒక్కదాన్నే చూపించామని.. మీరు చూడాల్సిన డీలు ఇంకా చాలా ఉన్నాయన్నారు. అధికార గణమంతా అందాల భామల చుట్టూ తిరిగారని.. తెలంగాణ రైతులు పండించిన పంట కొనుగోలు పూర్తిగా జరగలేదన్నారు. రైతులు వారి బాధలు చెప్పుకునేందుకు బీజేపీ భరోసాకు క్యూ కట్టారని వెల్లడించారు. సీఎం, మంత్రులు పరిపాలనను గాలికి వదిలి ఢిల్లీలో మకాం వేశారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి 18 నెలల్లో 45 సార్లు ఢిల్లీకి వెళ్లారన్నారు. భరోసాలో జాబ్ క్యాలెండర్ పై ఫిర్యాదులు వచ్చిందన్నారు.. వర్షాకాలం ముందే వచ్చిన రైతుబంధు రాకపోవడం బాధాకరమని తెలిపారు. మీ కుమ్ములాటలు పక్కన పెట్టీ వెంటనే రైతు బంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పహల్గామ్ దాడితో కేంద్రం అప్రమత్తం

### అమర్‌నాథ్ యాత్రకు భారీగా భద్రత

**న్యూఢిల్లీ,జూన్4(సమయజ్యోతి):**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో 26 మంది మరణించిన నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్న అమర్‌నాథ్ యాత్రకు కేంద్రం కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని నిర్ణయించింది. ఈ యాత్రకు ముందు ఉగ్రదాడి జరిగే అవకాశముందని కేంద్రం భావిస్తుంది. అలాంటి తరుణంలో అమర్‌నాథ్ యాత్రికుల భద్రత కోసం ఆపరేషన్ శివను కేంద్రం చేపట్టనుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా అమరనాథ్ యాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు ఈ యాత్రికులకు పటిష్టమైన భద్రత కల్పించనున్నారు. ఈ అమర్‌నాథ్ యాత్ర సమయంలో ఆ మార్గంలో హై అలర్ట్ కొనసాగించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ఉన్నతాధికారులను స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో యాత్రా నివాస్ నుంచి ఈ యాత్ర కొనసాగే ప్రాంతమంతా అత్యంత భద్రతను ఏర్పాటు- చేయనున్నారు. దీంతో ఉన్నతాధికారులు, పోలీస్, పారా మిలటరీ ఉన్నతాధికారులు ఇప్పటికే ఈ మార్గంలో భద్రత చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సైతం ఈ యాత్ర భద్రతపై ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఈ మార్గంలో, బేస్ క్యాంపులు, సున్నితమైన ప్రాంతాలలో దాదాపు 50 వేల మందికిపైగా సైనికులను మోహరించనున్నారు. అలాగే డ్రోన్లు, హెలికాప్టర్లతో నిరంతర నిఘా కొనసాగించనున్నారు. మూడంచెల భద్రతను ఏర్పాటు- చేస్తున్నారు. ఇక ఈ మార్గం మొత్తం సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. యాత్రికుల భద్రతే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. అమరనాథ్ ప్రాంతానికి వెళ్లే మార్గంలో భద్రతా బలగాలు ఇప్పటికే 3డీ మ్యాపింగ్ నిర్వహించాయి. గుహలోకి వెళ్లే భక్తులు.. తిరిగి బయటకు వచ్చే మార్గాల వద్ద భద్రతను మదింపు చేస్తున్నారు. ఈ యాత్రలో యాత్రికుల భద్రత కోసం దాదాపు 50 కంపెనీలకు చెందిన పారా మిలటరీ బలగాలను రంగంలోకి దింపనున్నారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జులై 3న ప్రారంభమై.. ఆగస్ట్ 9వ తేదీతో ముగియనుంది. జులై 3వ తేదీన తొలి బ్యాచ్ యాత్రికులు శ్రీనగర్ నుంచి బస్సుల్లో ఈ యాత్రకు బయలుదేరి వెళ్లనున్నారు. హిమాలయాల్లో దాదాపు 3880 మీటర్ల ఎత్తులోని అమర్‌నాథ్ గుహలో శివుడిని దర్శించుకునేందుకు ఇప్పటికే వేలాది మంది భక్తులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న సంగతి తెలిసిందే.

# భారత్ జోడోలో సైన్యంపై వ్యాఖ్యలు

## రాహుల్ గాంధీకి అలహాబాద్ హైకోర్టు మందలింపు

**అలహాబాద్,జూన్4(సమయజ్యోతి):**

భారత్ జోడో యాత్ర సందర్భంగా భారతీయ సైనికులను కించపరచే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని అలహాబాద్ హైకోర్టు బుధవారం నాడు మెత్తగా మందలించింది. 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా భారత సైన్యం పరువునకు భంగం కలిగించే విధంగా చేసిన వ్యాఖ్యలకు సంబంధించి లక్నో కోర్టు జారీ చేసిన సమన్లను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్ ను తిరస్కరిస్తూ, అలహాబాద్ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 19కింద వాక్ స్వాతంత్రం, భావ ప్రకటనా స్వేచ్ఛకు హామీ ఇస్తుంది.అయితే ఆ స్వేచ్ఛకూ కాస్త పరిమితి ఉంటు-ంది. భారత సైన్యానికి పరువు నష్టం కలిగించే ప్రకటనలు చేసే స్వేచ్ఛ అందులో లేదని కోర్టు స్పష్టం చేసింది. 2022లో రాజస్థాన్ లో మీడియా సమావేశంలో రాహుల్ ప్రసంగిస్తూ, అరుణాచల్ ప్రదేశ్ లో భారత సైనికులను చైనా దళాలు దెబ్బతీస్తున్నాయని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపైనే ఆయనపై పరువునష్టం దావా వేశారు. భారత్ జోడో యాత్ర గురించి ప్రజలు అడుగుతారని, కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు, గ్లెహోల్, సచిన్ పైలెట్ గురించి, అడుగుతారని, చైనా 2వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, 20 మంది భారతసైనికులను చంపిందని, అరుణాచల్ ప్రదేశ్ లో చైనా సైనికులు భారత సైనికులను దెబ్బతీశారని ఈ విషయాలపై ఒక ప్రశ్నకూడా అడగరని, భారతీయ పత్రికలు దీనిని ప్రశ్నించవని రాహుల్ గాంధీ అప్పట్లో మీడియా సమావేశంలో వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఉత్తరప్రదేశ్ లో రాహుల్ పై పరువునష్టం కేసు దాఖలైంది. కింది కోర్టు ఆయనకు సమన్లు జారీ చేసింది. దీంతో రాహుల్ అలహాబాద్ హైకోర్టు ను ఆశ్రయించి, విచారణను, సమన్లను రద్దుచేయాలని కోరారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ



డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ ఈ పరువునష్టం కేసు దాఖలు చేశారు. అరుణాచల్ ప్రదేశ్ లై చైనా సైన్యం మన సైనికులను దెబ్బతీస్తోందని రాహుల్ గాంధీ పదేపదే చాలా అవమానకరమైన రీతిలో పేర్కొన్నారని ఆయన తెలిపారు. రాహుల్ తన పిటిషన్ లో ఫిర్యాదు చేసినవ్యక్తి భారత సైన్యానికి చెందిన అధికారి కాదని, అందువల్ల బాధితుడు కాదని వాదించారు. అయితే ఆ వాదనను కోర్టు తోసిపుచ్చింది. అతడు కల్నల్ హోదాతో సమానమైన బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ రి-టైర్డ్ డైరెక్టర్ కాబట్టి, అతడు ఈ నేరం వల్ల బాధపడిన వ్యక్తి అని కోర్టు అభిప్రాయపడింది.

# పాక్‌కు సమాచారం చేరవతే

## పంజాబ్‌కుచెందిన యూ ట్యూబర్ అరెస్ట్

**న్యూఢిల్లీ,జూన్4(సమయజ్యోతి):**

దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్నాడనే ఆరోపణతో జస్బీర్ సింగ్ అనే యూట్యూబర్‌ని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. 'జాన్ మహల్' అనే పేరుతో జస్బీర్ యూట్యూబ్ ఛానల్ నడుపుతున్నాడు. ఆ ఛానల్‌కి 1.1 మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. అయితే నిందితుడికి పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారి, ఐఎస్ఐకు పని చేస్తున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న షకీర్ అలియాస్ జుట్ రాంధావాతో సంబంధాలు ఉన్నట్లు- తెలిసింది. పాక్ రాయబార కార్యాలయ అధికారి ఎహసాన్ ఉర్ రహిం అలియాస్ డానిష్‌తో కూడా ఇతనికి పరిచయం ఉంది. అంతేకాక.. ఇటీవల గూఢచర్యం కేసులో అరెస్ట్ అయినా హరియానా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతో కూడా ఇతనికి దగ్గర సంబంధాలు ఉన్నట్లు- తేలింది. డానిష్ ఆహ్వానం మేరకు ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయంలో జరిగిన జాతీయ దినోత్సవానికి కూడా జస్బీర్ హాజరైనట్లు- పోలీసులు తెలిపారు. అంతేకాక నిందితుడు 2020, 21, 24లో పాకిస్థాన్‌లో పర్యటించాడని పేర్కొన్నారు. నిందితుడి నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు- తెలిపారు. వాటిని ఫారెన్సిక్ లాబ్‌కు తరలించగా.. శతృదేశానికి చెందిన అనేక నెంబర్లు బయటపడ్డాయని తెలిపారు. జ్యోతి అరెస్టు నేపథ్యంలో వాటిని తొలగించేందుకు ప్రయత్నించాడనే ఆరోపణలు ఉన్నాయని.. దీనిపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

# ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

## ఆస్పత్రి క్యాంటీన్ కాంట్రాక్టర్ తొలగింపు

**హైదరాబాద్,జూన్4(సమయజ్యోతి):**

హైదరాబాద్ ఎర్రగడ్డలోని మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషితాహారం ఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కల్తీ ఆహార పదార్థాల సరఫరాకు కారణమైన ఆసుపత్రిలో ఆహార పదార్థాల సరఫరా కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వం ఆర్ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చేసింది. కలుషిత ఆహారం ఘటనలో ఒక రోగి మృతి చెందగా, 92 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. డిశ్చార్జి కమిటీ వార్డులో ఉంటున్న భూపాలపల్లికి చెందిన కరణ్ (30) అనే వ్యక్తి తీవ్ర అస్వస్థతతో మంగళవారం ఉదయం చనిపోవడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఉస్మానియా నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించి పర్యవేక్షిస్తున్నారు. మిగిలిన బాధితుల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించి ఆరా తీసారు. ఆస్పత్రిని సందర్శించారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ప్రత్యేకంగా చక్కెర పరమాన్నం చేశారు. దీంతోపాటు- అన్నం, కూర, అరటి పండ్లు, గుడ్లను రోగులకు వడ్డించారు. సాయంత్రం డీసీ వార్డు, కోర్టు వార్డుల్లో మొత్తం 71 మంది రోగులకు వాంతులు, విరేచనాలు కావడంతో వైద్యాధికారులు వారికి చికిత్స అందించారు. డీసీ వార్డులో ఉన్న కరణ్ జ్వరం, ఇతర సమస్యలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఎర్రగడ్డ ఆసుపత్రిలో నల్లా నీటిని ఆర్వో ప్లాంట్లకు పంపి.. వాటి ద్వారా రోగులకు సరఫరా చేస్తున్నారు. స్టీలు బిందెల్లో పట్టిన ఆ నీటిని రోగులు గ్లాసులతో ముంచుకుని తాగుతుంటారని అధికారులు తెలిపారు. ఇలా తాగునీరు కలుషితమైందా అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత చెప్పారు.

## స్టేడియం తొక్కిసలాటపై బిజెపి దిగ్భ్రాంతి

### ప్రభుత్వ నిర్లక్ష్యమేకారణమని ఆరోపణ

**బెంగళూరు,జూన్4(సమయజ్యోతి):**

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాట ఘటనపై యావత్ దేశం యావత్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అంటూ భాజపా ఆరోపించింది. ప్రభుత్వం ప్రజలకు భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. సరైన ప్రణాళిక లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. అందుకే ఈ ఘోరం జరిగింది. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆరోపించింది. కాగా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా అధిక సంఖ్యలో అభిమానులు చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలోనే స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా గేటు--2 నుంచి దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. అదే సమయంలో ఒక్కసారిగా తోపులాట జరగడంతో పెను ప్రమాదం చోటు- చేసుకుంది. ఈ తొక్కిసలాటలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## తొక్కిసలాట ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### ఇదో దురదృష్టకర ఘటన అంటూ బాబు, పవన్ పోస్ట్

**అమరావతి,జూన్4(సమయజ్యోతి):**

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టులు పెట్టారు. ఈ ఘటన దురదృష్టకరం, హృదయ విదారకమని పేర్కొన్నారు. బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. చాలా బాధకలిగించింది. మృతుల కుటు-ంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో చాలా మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన తనను బాధించిందని చంద్రబాబు నాయుడు తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ తొక్కిసలాట ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన విషాదం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉండడం మరింత బాధకరమని చెప్పారు. వేడుకల్లో ఇంత విషాదం జరగడం చాలా దురదృష్టకరమని తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## ఢిల్లీలోని పాఠశాల భవనాల నిర్మాణంలో అవినీతి

### మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లపై కేసు

### విచారణకు రావాలని ఎసిబి నోటీసులు

**న్యూఢిల్లీ,జూన్4(సమయజ్యోతి):**

ఢిల్లీలోని పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణాల్లో అవినీతికి పాల్పడ్డారంటూ ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లపై కేసు నమోదైంది. తాజాగా ఈ కేసులో అవినీతి నిరోధక శాఖ వీరికి సమన్లు జారీ చేసింది. ఈనెల 6న సత్యేందర్, 9న సిసోడియా ఢిల్లీ లోని బ్యూరో కార్యాలయానికి రావాలని అందులో పేర్కొంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. ఆప్ ప్రభుత్వహయాంలో సిసోడియా విద్యాశాఖ మంత్రిగా, సత్యేందర్ జైన్ పబ్లిక్ వర్క్ డిపార్ట్‌మెంట్ (పీడబ్లుడీ ) మంత్రిగా ఉన్నారు. వారి నేతృత్వంలో ఢిల్లీలో 12,748 పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణం తలపెట్టారు. ఈ నిర్మాణంలో రూ. 2 వేల కోట్ల అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. 34 మందికి దీని కాంట్రాక్టులు దక్కగా, వారిలో చాలా మందికి ఆప్‌తో దగ్గర సంబంధాలు ఉన్నట్టు తేలింది. నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తి కాకపోగా, భారీగా ఖర్చు చేశారు. తరగతి గదులను 30 సంవత్సరాలు ఉండేలా కడితే , వాటికి అయిన ఖర్చు మాత్రం చాలా ఎక్కువగా ఉంది. గడువు పక్రియను పాటించకుండా కన్సల్టెంట్లు-, ఆర్కి-టె-క్ట్ లను నియమించుకోవడంతో వ్యయం దాదాపు ఐదు రెట్లు- పెరిగిపోయింది. ఇటీ-వల సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) ఇచ్చిన నివేదికలో తరగతి గదుల నిర్మాణ ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని పేర్కొంది. కొత్త -టె-ండర్లు తీసుకోకపోవడంతో ఈ ప్రాజెక్టు వ్యయం రూ. 326 కోట్లు- పెరిగిందని రిపోర్టులో తెలిపింది. సిసోడియా, జైన్‌లను విచారించేందుకు మార్చిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపడంతో ఏప్రిల్‌లో వీరిపై కేసు నమోదైంది.

# సొంతింటి కల సాకారమే సర్కార్ ధ్యేయం

## - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్ సమయజ్యోతి**

సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్రట్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం గన్నేరువరం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆయన మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. ఈ పథకం కింద విడతల వారీగా అర్హులైన నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగ జరుగుతుందని, ఇందులో అవకతవకలకు, అవినీతికి తావులేదని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో గూడులేని పేదలకు ఇళ్లు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని ఆయన వివరించారు. నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేయడమే ఈ పథకం ఉద్దేశమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల తహసీల్దార్ శ్రీనివాస్, ప్రత్యేకాధికారి రామానుజాచారి,పీడీ గంగాధర్, గృహనిర్మాణ సంస్థ ఏఈ మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, మార్గం మల్లేశం, చంద్రారెడ్డి తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**పార్వెల్లలో రెవెన్యూ సదస్సు**

గన్నేరువరం మండలం పార్వెల్ల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు పేరిట బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.



# మంతన్ గౌరెల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు

**సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో మంతన్ గౌరెల్లి, సుల్తాన్పూర్ రెవిన్యూ పరిధిలో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించాలని**

**గ్రామం చుట్టూ ఉన్న గ్రామ కంట భూమిని సర్వే చెయ్యాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన**

**అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి రామకృష్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.**

**ఇబ్రహీంపట్నం, 04 జూన్ సమయజ్యోతి**

రంగారెడ్డి జిల్లా, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. చందు నాయక్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపిటిసి కె తావునాయక్ మాట్లాడుతూ. మంతన్ గౌరెల్లి, సుల్తాన్పూర్ రెవెన్యూలల్లో అసైన్మెంట్, ఇనాం భూములకు నిరుపేద రైతులు ఆ భూములను సాగు చేసుకుంటూ గత 50, 60 సంవత్సరాల నుండి రికార్డ్ పరంగా కూడా ఉన్నారని అన్నారు. గతం నుండి అందరికీ ప్రోసిడింగ్ పట్టాదారు పాసుబుక్కులు అన్ని రికార్డు పరంగా ఉన్నాయి కానీ 2018 వ సంవత్సరంలో ధరణి పేరుతో రైతుల పేరు మీద ధరణి కొత్త పట్టాదారు పాసుబుక్ ఇవ్వకుండా నిలిపేసినారని విమర్శించారు. ఆ భూముల కొత్త పాస్ బుక్కు రావాలని అనేకసార్లు మీ సేవలో ఆన్లైన్ చలాన్ వేల రూపాయల్లో కట్టుకున్న కలెక్టర్ కార్యాలయం నుండి రిజెక్ట్ అయి వచ్చిందని తాసిల్దార్ కి కలెక్టర్ కి దరఖాస్తులు ఇచ్చిన ఫలితం లేదని విమర్శించారు. దానివల్ల రైతు బంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ వర్తించలేదని అన్నారు కాబట్టి అధికారులు తక్షణమే భూభారతిలో ఇప్పుడైనా అందరికీ కొత్త పట్టా దారు పాస్ బుక్కులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా పట్ట భూముల డీఎస్ పెండింగ్ మిస్సింగ్ అన్ని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంతన్ గౌరెల్లి గ్రామంలో చాలామంది నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ అనగారిన వర్గాల ప్రజలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక 3,4 కుటుంబాలు ఒకటే ఇంట్లో కాపురం చేస్తున్నారని అన్నారు. కావున గ్రామంలో గ్రామ చుట్టూ ఉన్న గ్రామ గ్రామ కంఠం



భూములు ఉన్నాయని అన్నారు. ఆ భూమిని కొంతమంది భూస్వాములు అక్రమంగా వ్యవసాయ భూముల్లో కలుపుకొని వ్యవసాయం చేస్తుంటే అధికారులు పట్టి పట్టినట్టు ఉన్నారు అని విమర్శించారు. కావున తక్షణమే గ్రామకంఠ భూమిని సర్వే చేసి అర్హులైన నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ కుటుంబాలకు ఇండ్ల స్థలాలకు కేటాయించాలని మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భూ సమస్యలు పరిష్కారం కానీయెడల గ్రామ కంఠం భూమిని సర్వే చేయని యెడల ప్రజలను ఇతర రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు, పార్టీ నాయకులు బట్టు జంగయ్య, ఎస్ భాస్కర్, పంతు నాయక్, రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిదెందుకు ప్రజలు సహకరించాలి!

## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్

**సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జూలై-04సమయజ్యోతి**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలు స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పూసాల పద్నాలుగవ వార్డులలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా సానిటేషన్ పరిశీలించారు ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో వేయవద్దని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు..



# భూ భారతి చట్టం రైతులకు వరం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి గంధం రాజేష్

**సమయజ్యోతి మల్లాపూర్ జూన్ 04**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి చట్టం రైతులకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి గంధం రాజేష్ అన్నారు. నూతన ఆర్వోఆర్ చట్టం ద్వారా భూ సమస్యలన్నింటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. భూ భారతి చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ప్రతీ రైతు అవగాహన కలిగి ఉండాలన్నారు. రికార్డుల సవరణ, మ్యూటేషన్‌కు ముందే మ్యాప్ తయారు చేయడం, పాసు బుక్కులోనే భూమి పటం, భూ సమస్య పరిష్కారానికి అప్పీల్ విధానం తదితర నూతన అంశాలు ఉన్నాయన్నారు. తమ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ప్రతి రైతు హాజరై తమ భూ సమస్యల పై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి పూజలో పాల్గొన్న డా. ఉక్కుల అశోక్

## నూతన కమిటీ డైరెక్టర్లకు సన్మానం

**ఇబ్రహీంపట్నం, 04 జూన్ సమయజ్యోతి**

రంగారెడ్డి జిల్లా, కర్మన్ ఘాట్‌లోని ప్రముఖ శ్రీ హనుమాన్ దేవస్థానంలో ప్రత్యేకంగా నిర్వహించిన ఆంజనేయ స్వామి పూజల్లో తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా. ఉక్కుల అశోక్ పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నివేదనలు సమర్పించారు. ఈ కార్యక్రమానంతరం దేవస్థానానికి నూతనంగా నియమితులైన కమిటీ డైరెక్టర్లు తోకటి కిరణ్ కుమార్ కొంద్ర సంతోష్ కుమార్ ని డా. ఉక్కుల అశోక్ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేవస్థాన అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని ఆశిస్తున్నాం. భక్తులకు మరింత మంచి సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

**30 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరుకు సహకరించిన**

**ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి**

**మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్**

**సమయజ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 04**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిరుపేదలో నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. నిన్న భువనగిరి నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని భువనగిరి పురపాలక సంఘం లోని వివిధ వార్డులకు 1200 ఇందిరమ్మ ఇండ్లను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులు ప్రారంభించారు. ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు పట్టణంలోని 8వ వార్డుకు 30 మంది కి చెందిన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారం మేరకు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ధృవీకరణ పత్రాలను అందజేస్తూ రేకులు, పైకప్పులు లేని నిరుపేదలకు ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదల్లో పేదలకు ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 5 లక్షల రూపాయలతో మంజూరు పత్రాలు మీకు ఇవ్వడం జరుగుతుంది.మీరు కూడా ప్రభుత్వ లక్ష్యాన్ని మీరు కూడా ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కార్చకుండా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే గత పదెండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారంతో నిజమైన నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నేడు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇళ్లే ఉన్నాయని ఇప్పుడు మల్లి ఆ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదల కళా సాకారమైందని ఇంకా కూడా అవసరమై ఇల్లు కట్టుకునే ఆలోచన ఉన్న పార్టీలకతీతంగా ఎమ్మెల్యే ప్రత్యేకంగా చొరవతో 8వ వార్డు దళిత,ముస్లిం,బలహీన వర్గాల వార్డు అయిన ప్రజలకు అన్ని రకాలుగా సహాయం చేయడం కోసం ఆమె ఇవ్వడం జరిగిందని ప్రత్యేకంగా వారికి వార్డు ప్రజల పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మున్సిపల్ ఇంచార్జ్ వినోద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్,గోపె శివ,దొంతి నిర్మల,బత్తుల బాబు,కదారి నరేష్ యాదవ్,దొంతి రాంచందర్,ఇట్టబోయిన శ్రవణ్, 30 మంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతితో రైతుల భూముల సమస్యలు పరిష్కారం - ఆత్రం సుగుణక్క

**జన్నారం 4జూన్ (సమయజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని,అంతేకాక త్వరగా సమస్య పరిష్కారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తెలిపారు.బుధవారం ఉట్నూర్ మండలం పులిమడుగు గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ తో కలిసి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.రైతులు కోర్టుల చుట్టూ తిరిగే అవసరం లేదని అన్నారు. ఫారెస్ట్ భూములకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని, తీసుకొచ్చారని తెలిపారు.ఈ నెల 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు.సదస్సులో పాల్గొన్న రైతుల భూ సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ నవీన్ కుమార్, కరోబారి పత్తు సింగ్, మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస్ జాదవ్, మాజీ ఉపసర్పంచ్ మారుతి గయక్వాడ్, కాంగ్రెస్ నాయకులు సంతోష్ జాదవ్,సునిల్ జాదవ్, విశాల్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.





# చదువుకుంటేనే భవిష్యత్తు

## - పేద విద్యార్థులకు చేయూత నిద్దాం

## - శంకరోళ్ల రవికుమార్

**మక్తల్ సమయజ్యోతి**

చదువు కుంటేనే వ్యక్తికి భవిష్యత్తు ఉందని పేద విద్యార్థులకు చేయూత నిద్దామని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోళ్ల రవికుమార్ అన్నారు. ఉట్కూరు మండలంలోని ఎడివెల్లి గ్రామంలో వార్డు మెంబర్ వెంకటప్ప,తాయప్ప,బూరెల్లి రవి,రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్ ఎస్ సి,ఇంటర్ ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథి గా హాజరైన బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శంకరొల్ల రవికుమార్ మాట్లాడుతు ఎవరికైనా చదువుకుంటేనే భవిష్యత్తు ఉందని అన్నారు.నైపుణ్యం ఉన్నా చదువుకునే స్తోమతలేని పేద విద్యార్థులకు తమ వంతుగా చేయూత నివ్వాలని కోరారు.విద్యార్థులు చిన్నతనం నుంచే చదువులో రాణించాలని అన్నారు.మంచి చదువుతూనే బంగారు భవిష్యత్తు ముడిపడి ఉందని అన్నారు. అంతే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.చదువులో ఇలాగే ప్రతిభ చూపి తల్లిదండ్రులకు గ్రామానికి సమాజానికీ మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లి దండ్రులు,గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బాలు స్వరం వినని లోగిలి లేదేమో

## తెలుగువారింట నిత్యం ఆయన స్వరాలే-జయంతి సందర్భంగా నివాళి

**నెల్లూరు,జూన్4(సమయజ్యోతి):** గానగంధర్వుడి గళం వినిపించని రోజు...మనం ఆయన పాటలు పాడుకోని ఉదయం ఉండదేమో. నిత్యం సంకీర్తనలా బాలసుబ్రమణ్యం మన జీవితంలో చెరగని ముద్రవేశారు. 1946, జూన్ 4న నెల్లూరు జిల్లా కోనేటమ్మ పేట గ్రామంలో సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు రెండో సంతానంగా జన్మించారు. ఇంజనీర్ కావాలనుకున్నారు. కానీ తండ్రి కోరిక మేరకు గాయకుడయ్యారు. ఎస్పీ బాలు తండ్రి సాంబమూర్తి హరికథా కళాకారుడు. ఆయన భక్తిరస నాటకాలూ ప్రదర్శిస్తూండేవారు. అలా బాలుకి చిన్ననాటి నుంచే సంగీతం మీద ఆసక్తి.. అనురక్తి పెరిగాయి. దీంతో ఆయనకి తండ్రే తొలి గురువు అయ్యారు. ఐదేళ్ల వయసులో భక్త రామదాసుః నాటకంలో తండ్రితో కలిసి బాలు నటించారు. అలా మొదలైన బాలు సీంగీత ప్రయాణం అప్రతిహతంగా సాగింది. కరోనా మహమ్మారి రాకతో బాలు అనంత లోకాలకు వెళ్లారు. బాలు జయంతి సందర్భగా ఆయనను స్మరించుకోవడం ఓ మంచి అవకాశం. వెండితెర తెలుగు పాటపై ఆయనది చెరగని ముద్ర. ఐదు దశాబ్దాలకు పైగా 40 వేల పైచిలుకు పాటలు పాడిన బాలూ మనందరి ఇంటి వెలుగయ్యారు. ఘంటసాల మాస్టార్ తరవాత ఇంతగా ప్రాచుర్యం పొందింది బాలు మాత్రమే. .. ప్రతినిత్య ప్రవాహంగా.. అనేక భాషల్లో...అనేక యాసల్లో.. బాలు గానామృతం మార్మోగుతూనే ఉంది. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం.. ఎస్.పి.బాలు.. భౌతికంగా దూరమైనా ... అమరంగా.. ఆ పాత మధురంగా... ఆ గాన గంధర్వం.. అలరిస్తూనే ఉంటుంది. ఆయన గాత్రం నిత్య యవ్వనంతో చివరివరకూ తొణికిసలాడుతూనే ఉంది.. అన్ని రకాల పాటలు పాడగలగడం ఆయనకున్న ప్రత్యేకత. 50 వసంతాలుగా వేలాది పాటలను తన స్వరంలో మాధుర్యాన్ని చిలికించి పలికించారు. అదే ఆయనకు తిరుగులేని అవార్డు. బాలసుబ్రహ్మణ్యం గాయకుడి మాత్రమే కాదు.. నటుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా.. బహుముఖ ప్రజ్ఞాశాలి.. ఆయన భౌతికంగా దూరమైనా.. ఆయన స్వరం ఎప్పటికీ సజీవంగా నిత్యం అలరారుతోంది. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తెలుగు సినీ సంగీతంలో ఓ ఆణిముత్యం. ఘంటసాల తరువాత అంత స్థాయిలో పేరొందిన ఏకైక గాయకుడు బాలు. కథా నాయకుల గొంతుకు తగినట్లు- తన గాత్రం వారి స్వరంలో పాడడం ఆయనకున్న టాలెంట్. చాలామంది నటులకు ఆయన వారి హావభావాలకు, నటనా శైలులకు అనుగుణంగా పాటలు పాడి జీవం పోశారు. ఘంటసాల అతి చిన్న వయసులో మరణించడంతో తెలుగు సినిమా పాటలకు లోటు ఏర్పడింది. ఆ ఖాళీని ఎస్పీ బాలు పూడ్చారు. ఆయన తన గళంతో పాత్రలకు ప్రాణం పోశారు. బాలు సినీ జీవితం ఃశంకరాభరణంః సినిమాతో పూర్తిగా మారిపోయింది. అప్పటివరకు మాస్ గీతాలకే పరిమితమైన బాలు.. ఈ సినిమాలో సాంప్రదాయ సంగీతాన్ని సైతం అద్భుతంగా పాడగలరని నిరూపించు కున్నారు. సంగీత పండితుల ప్రశంసలను పొందారు. ఆయన పాటలు పాడడమే కాదు... పాటలకు బాణీలు కట్టేవారు. పాత్రలకు డబ్బింగ్ చెప్పారు. కెమేరా ముందుకొచ్చి నటించారు. మంచి కథలకు




నిర్మాతయ్యారు. ప్రతిభావంతులైన కొత్తతరం గాయనీ గాయకులను వెలికితీసి, మెరుగుపెట్టి మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తెచ్చారు. అందుకే, భారతీయ సినీ నేపథ్య గాయకుల్లో బాలూది ఓ ప్రత్యేక చరిత్ర.

# పవన్ కళ్యాణ్‌కు యువగళం పాదయాత్ర పుస్తకం

## నాటి రాక్షస పాలన కళ్లకు కట్టిందన్న డిప్యూటి సిఎం

**అమరావతి,జూన్4(సమయజ్యోతి):** యువగళం' పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ అందజేశారు. క్యాబినెట్ భేటీకి హాజరయ్యేందుకు సచివాలయానికి వచ్చిన పవన్‌ను లోకేశ్ కలిసి అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందన్నారు. నాటి అనుభవాలను కళ్లకు కట్టినట్లుగా పుస్తకరూపంలోకి తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. అరాచక పాలన అంతమై నేటికి ఏడాది పూర్తయిందని.. గత ప్రభుత్వ పీడకలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. పాదయాత్ర నాటి అనుభవాలను పవన్‌తో లోకేశ్ పంచుకున్నారు. రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై పుస్తకాన్ని (రూపొందించారు. జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం అంటూ యువగళం పుస్తకంపై పవన్ ప్రశంసలు కురిపించారు. అలాగే ఇతర మంత్రులకు కూడా మంత్రి లోకేష్ యువగళం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతం అయ్యిందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లు-గా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్‌ను ప్రశంసించారు. ఈరోజుకు అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదన్నారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్‌తో యువనేత లోకేష్ పంచుకున్నారు.



# ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వానికి ఏడాది

## రాక్షస పాలనకు చరమగీతంపాడిన రోజు-ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రుల వ్యాఖ్య

**అమరావతి,జూన్4(సమయజ్యోతి):** జగన్ రాష్ట్రాన్నిఅప్పుల ఊబిలో ముంచేశారని. ఏడాది క్రితంరాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని పలువురు మంత్రులు అన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. విధ్వంసకారుడి కబంధ హస్తాల నుంచి రాష్ట్రం విముక్తి పొందిన రోజు ఇది అని పేర్కొన్నారు. ఐదేళ్ల విధ్వంసం, నరకయాతనను ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. అరాచక శక్తులకు ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కిపోయిందని తెలిపారు. రెట్టింపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తు తరాల కోసం కృషి చేస్తూ ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందని వివరించారు. ఈ సందర్భంగా జగన్ పాలనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. అప్పుల వల్లే ఎన్నికల్లో ఆయన చతికిలపడ్డారని చెప్పారు. రాజధాని నిర్మాణం ఆపేసి.. 3 రాజధానుల నాటకమాడారని ఎద్దేవా చేశారు. ఒక్కరే డిసైడ్ చేసే సైకో డ్రామాగా జగన్ పాలన సాగిందని మండిపడ్డారు. తల్లి, చెల్లిని దూరం పెట్టిన వ్యక్తి.. రాష్ట్రం పట్ల నిజాయతీగా ఉంటారా అని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలు మెచ్చి.. ప్రజలు తెచ్చుకున్న ప్రభుత్వమిదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించిందని చెప్పారు. ఇవ్వని హామీలూ అమలు చేస్తున్న సంక్షేమ ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను ఏడాదిలోనే తిరిగి నిలబెట్టగలిగామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు. సైకో పాలనతో వెనక్కి వెళ్లిన పరిశ్రమలను తిరిగి రప్పిస్తున్నామన్నారు. ఇప్పటికే 6 లక్షల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. అన్న క్యాంటీ-న్లు ఏర్పాటు- చేసి ప్రజల ఆకలి తీరుస్తున్నట్లు- తెలిపారు. వైకాపా చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించామని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఏడాదిలోనే హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. కూటమి పాలనను నిండు మనసుతో ఆశీర్వదిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు

## నేరం చేసి మళ్లీ ప్రభుత్వంపైనే నిందలు - జగన్‌లా కక్షసాధింపు రాజకీయాలు సరికాదు

## జగన్ తప్పులు రుజువైతే చట్టప్రకరం చర్యలు-కేబినేట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు

**అమరావతి,జూన్4(సమయజ్యోతి):** ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు- చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్యా లాంటి వాళ్ళు డబ్బులు తిని



వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందని అన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు..

# విధ్వంస పాలనపై ప్రజలు గెలిచిన రోజు

## అరాచక పాలనపై ప్రజల విజయానికి ఏడాది

## ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి,జూన్4(సమయజ్యోతి):** 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి.. కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు అని పేర్కొన్నారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారన్నారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయని.. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయి. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు. ప్రజా తీర్పు మా కూటమి బాధ్యతను మరింత పెంచింది. చంద్రబాబు గారి పాలనానుభవం, పవనన్న ఆశయానికి మోదీ గారి ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైంది. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ఐదు కోట్ల ప్రజలకు కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ఇదే స్ఫూర్తితో మాకు అండగా నిలుస్తారని కోరుతున్నాను. ప్రజా తీర్పుదినం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు' అని మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# ప్రజా విప్లవంలో కొట్టుకుపోయిన నియంత

## ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు

## ఏడాది పాలనపై చంద్రబాబు ట్వీట్

**అమరావతి,జూన్4(సమయజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని, అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజన్నారు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజని అన్నారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు అని సీఎం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటితో సరిగ్గా ఏడాది గడించింది. ఈ సందర్భంగా సీఎం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. జూన్ 4.. ప్రజా తీర్పు దినం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టు-కుపోయిన రోజు. అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు. సైకో పాలనకు అంతం పలికి.. ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు. ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు' అని ఏపీ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం. ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి.. సంక్షేమాన్ని అందిస్తూ, అభివృద్ధి పట్టాలెక్కించాం. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాము. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు. జై ఆంధ్రప్రదేశ్.. జై జై ఆంధ్రప్రదేశ్' అని సీఎం రాసుకొచ్చారు.

# ప్రతిఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని యోగాసనాలను ప్రపంచమంతా అనుసరిస్తోంది

## 15వరోజు యోగాంధ్రలో కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,జూన్4(సమయజ్యోతి):** భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరిస్తోందని.. ఇది మన దేశానికి గర్వకారణమని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా 15వ రోజు బుధవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్‌శాఖ, జిల్లా అధికార యంత్రాంగ, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగులు, పెన్షనర్లతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యోగాసనాలు వేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో పాటు- వివిధ అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని.. ఇలాంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల అభ్యసన ముఖ్యమన్నారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్‌టీ-ఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం వేలాదిమంది శిక్షకులను ఏర్పాటు-చేసిందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రతిరోజూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. యోగా సాధనను జీవితాంతం ఆచరించేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. ఇది పరిశోధనల్లో రుజువైందని పేర్కొన్నారు. యోగా సాధనతో శరీరంలో నూతన శక్తి వస్తుందన్నారు. రోజువారి జీవితంలో చేసే ప్రతి పనిని మరింత ఉత్తేజంగా చేసేందుకు యోగా సాధన ఒక మంచి అవకాశమన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధంచేసినట్లు- వివరించారు.కార్యక్రమంలో జిల్లా ఈగల్ టీ-మ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.



# నిశ్చితార్థం చేసుకున్న కుల్దీప్ యాదవ్

టీమ్ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ త్వరలో ఓ ఇంటివాడు కానున్నాడు. బుధవారం తన చిన్ననాటి మిత్రురాలు వన్షికతో కుల్దీప్ ఎంగేజ్మెంట్ జరిగింది. లఖ్?నవూలోని ఓ ప్రైవేట్ హోటల్?లో ఈ ఈవెంట్ జరిగింది. కుటుంబ సభ్యులు, అతికొద్ది మంది సన్నిహితుల సమక్షంలో ఉంగరాలు మార్చుకున్నారు.కాగా, ఈ వేడుకకు ఆల్?రౌండర్ రింకూ సింగ్ కూడా హాజరయ్యాడు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. అతడికి క్రికెటర్లు, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కాన్పూర్?కు చెందిన వన్షిక, కుల్దీప్?కు చిన్నానాటి మిత్రురాలు అని తెలిసింది. ఈమె గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.



# విరాట్ కోహ్లీ భావోద్వేగంతో పోస్ట్..!!



ఐపీఎల్ కప్ కొట్టాలన్న %=జదీ% కల ఎట్టకేలకు నెరవేరింది. మ్యాచ్ చివరి ఓవర్ సమయంలోనే భావోద్వేగానికి లోనైన విరాట్ కోహ్లీ కన్నీళ్లు పెట్టుకోవడాన్ని ఎవరూ మరిచిపోరు. ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీ నెగ్గిన తర్వాత, విరాట్ కోహ్లీ తన భావోద్వేగాలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకున్నాడు. అహ్మదాబాద్లోని నరేంద్ర మోడీ స్టేడియంలో %=జదీ% ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విజయాన్ని సాధించగా, అందరి దృష్టి విరాట్ కోహ్లీ మీదే పడింది. ఆ సమయంలో కోహ్లీ కళ్ళలో నీళ్లు వచ్చేశాయి. ఎన్నో ఏళ్ల పోరాటం, కప్ సాధించాలన్న తాపత్రయంతో జెర్సీ నెంబర్ 18 వీరుడు 18వ సీజన్ విజేతగా నిలిచాడు. విరాట్ కోహ్లీ తన జట్టుతో కలిసి ఐపీఎల్ ట్రోఫీని అందుకున్న ఫోటోలను షేర్ చేసుకున్నాడు. "ఈ జట్టు నా కలను సాకారం చేసింది. నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని సీజన్ ఇది. గత రెండున్నర నెలలు మేం చాలా ఆనందంగా గడిపాం. కష్టకాలంలో అభిమానులు ఆర్సీబీ టీం వెంటే ఉన్నారు. ఈ ఐపీఎల్ సీజన్ అన్ని సంవత్సరాల నిరాశ, బాధకు చెక్ పెట్టింది. జట్టు కోసం చేయాల్సిందంతా చేశాం. ప్రతి ఒక్కరూ ఎంతగానో కష్టపడి తమ వంతు ప్రయత్నం చేశారు. %(గూ% ట్రోఫీ విషయానికొస్తే 18 సంవత్సరాలు వేచి ఉన్నాం. ఇంతకాలం తరువాత సాధించిన విజయం గొప్పది, ఎంతో విలువైనదే. ఈ క్షణం కోసం వేచి ఉన్నందుకు అమూల్యమైన ఫలితం వచ్చింది' ఫైనల్ మ్యాచ్లోనూ ఆర్సీబీ నుంచి టాప్ స్కోరర్ కోహ్లీనే. కప్పు కోసం ఫైనల్లోనూ బ్యాటింగ్ బారాన్ని మోశాడు కింగ్ కోహ్లీ.టీమిండియా కోసం ఎలాగైతే పరుగుల వరద పారించాడో, ఆర్సీబీ కోసం సైతం కోహ్లీ అదే రేంజ్లో చెమటోడ్చాడు. తనను నమ్ముకున్న జట్టు కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేశాడు. చివరగా 18వ సీజన్లో ఆర్సీబీకి కప్పు సాధించాడు అనడంలో ఏ సందేహం లేదు. జెర్సీ నెంబర్ 18 కాగా, యాధృచ్ఛికంగా ఐపీల్ 18వ సీజన్లో ఆర్సీబీ తొలి కప్ నెగ్గింది. తేదీ పరంగా చూసినా నెంబర్లు కలిపితే 18 రావడం కోహ్లీకి కలిసొస్తుందన్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చివరకు %(గూ% ట్రోఫీని అందుకుంది. తన భర్త విరాట్ కోహ్లీ 18 ఏళ్లపాటు ఈ కప్ కోసం ఎదురుచూశాడు. దాంతో అనుష్క శర్మ సైతం ఆర్సీబీ విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంది. పంజాబ్ కింగ్స్ను ఓడించి %(గూ% ట్రోఫీని గెలుచుకోగా అనుష్క శర్మ సైతం భావోద్వేగాలకు లోనయ్యారు. భర్త కోహ్లీని హగ్ చేసుకుని నువ్వు సాధించావ్, నీ కల నెరవేరింది అన్నట్లుగా ట్రీట్ చేసింది.ఆర్సీబీ ఐపీఎల్ ట్రోఫీ సంబరాలను బెంగళూరులో నేడు ఘనంగా నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఆర్సీబీ జట్టు విజయయాత్ర ప్రారంభం కానుంది. అసెంబ్లీ నుంచి నగరంలోని చిన్నస్వామి స్టేడియం వరకు ఆర్సీబీ విక్టరీ పరేడ్ కు ప్లాన్ చేశారు

# ఆర్సీబీ విజయంలో అనుష్క శర్మ పాత్రపై కోహ్లీ కీలక వ్యాఖ్యలు



ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చరిత్ర సృష్టించింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, టైటిల్ను గెలుచుకుని అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా చేసింది. ఈ చారిత్రాత్మక విజయం తర్వాత, ఆర్సీబీకి తన జీవితాన్ని అంకితం చేసిన విరాట్ కోహ్లీ భావోద్వేగానికి లోనయ్యాడు. కేవలం తన అంకితభావం, జట్టు కృషిని మాత్రమే కాకుండా, తన భార్య అనుష్క శర్మ ఈ విజయంలో పోషించిన పాత్రను కూడా కోహ్లీ ప్రత్యేకంగా ప్రస్తావించాడు. "ఇది ఆమెకు చాలా ప్రత్యేకం," అని కోహ్లీ టైటిల్ గెలిచిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ చెప్పాడు. "ఆమె నా కెరీర్ను, నా జీవితాన్ని దగ్గరగా చూసింది. నేను ఎంత కష్టపడ్డానో, ఈ కప్పు కోసం ఎంతగా తపించానో ఆమెకు తెలుసు. ఆర్సీబీకి కప్ గెలవాలనే నా కల, ఆమె కలగా కూడా మారింది. ప్రతి ఓటమి తర్వాత నేను ఎంత నిరాశ చెందానో, ఎంత బాధపడ్డానో ఆమె కళ్ళారా చూసింది. అటువంటి సమయాల్లో ఆమె నాకు మానసిక మద్దతుగా నిలిచింది. నన్ను ప్రోత్సహించింది. ఈ విజయం ఆమెకు నాకంటే ఎక్కువ ఆనందాన్ని ఇచ్చిందని నేను ఖచ్చితంగా చెప్పగలను." అంటూ విరాట్ కోహ్లీ తన భార్య అనుష్క శర్మ ప్రాముఖ్యతను వెల్లడించాడు.ప్రతి క్రీడాకారుడి కెరీర్లో ఎత్తుపల్లాలు ఉంటాయి. ముఖ్యంగా క్రికెట్ వంటి క్రీడలో ఒత్తిడి, నిరాశలు సర్వసాధారణం. ఇటువంటి సమయాల్లో కుటుంబం, ముఖ్యంగా జీవిత భాగస్వామి ఇచ్చే మానసిక మద్దతు ఎంతో కీలకమైనది. విరాట్ కోహ్లీ వంటి అగ్రశ్రేణి ఆటగాడికి, అతని కెరీర్లో ఎదురైన సవాళ్ళను ఎదుర్కోవడానికి అనుష్క శర్మ అందించిన అండదండలు ఎంతో విలువైనవి. ఆమె అతని పక్కన నిలబడి, అతని కలలకు మద్దతుగా నిలిచింది. కోహ్లీ కెప్టెన్సీని వదులుకున్నప్పుడు, పరుగులు చేయడంలో ఇబ్బందులు పడినప్పుడు కూడా ఆమె అతనికి వెన్నుదన్నుగా నిలిచింది.ఐపీఎల్ మ్యాచ్లకు, ముఖ్యంగా ఆర్సీబీ మ్యాచ్లకు అనుష్క శర్మ తరచుగా హాజరవుతూ ఉంటుంది. భర్త ఆడుతున్నప్పుడు ఆమె పడే టెన్షన్, ఆమె ముఖంలో కనిపించే భావోద్వేగాలు తరచుగా కెమెరాకు చిక్కుతుంటాయి. ఆర్సీబీ విజయానికి, కోహ్లీ పట్ల ఆమెకు ఉన్న అంకితభావానికి ఇది నిదర్శనం. ఈ ఐపీఎల్ విజయం కేవలం ఆర్సీబీ జట్టుకు మాత్రమే కాదు, కోహ్లీ కుటుంబానికి కూడా ఒక గొప్ప విజయం.విరాట్ కోహ్లీ విజయంలో అనుష్క శర్మ పాత్రను వెల్లడించడం, వారి మధ్య ఉన్న బంధాన్ని, ఆమె అందించిన మానసిక బలాన్ని స్పష్టం చేస్తుంది. క్రీడాకారుల విజయాల వెనుక వారి కుటుంబ సభ్యుల నిస్వార్థ మద్దతు ఎంతో ఉందని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది. ఆర్సీబీ గెలుపులో విరాట్ కోహ్లీ కృషి ఎంత ఉందో, అతని పక్కన నిలబడిన అనుష్క శర్మ మద్దతు కూడా అంతే ఉందని ఈ ప్రకటన ద్వారా అర్థమవుతుంది.



# పటిదార్కు అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చిన విరాట్ కోహ్లీ!

17 ఏళ్ల నిరీక్షణ తర్వాత.. ఫైనల్గా 18వ సీజన్లో ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీని గెలిచింది. ఐపీఎల్ 2025లో భాగంగా మంగళవారం పంజాబ్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో ఆర్సీబీ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత ఆర్సీబీ ఆటగాళ్లు ముఖ్యంగా విరాట్ కోహ్లీ తీవ్ర భావోద్వేగాలకు గురయ్యారు. కోహ్లీ అయితే చివరి ఓవర్లో కన్నీళ్లు పెట్టుకున్నాడు. 18 ఏళ్లుకే అదే టీమ్కు ఆడుతూ.. 17 ఏళ్లుగా ట్రోఫీ లేదనే విమర్శలు ఎదుర్కొంటూ కూడా ఆర్సీబీలోనే కొనసాగి.. ఇప్పుడు 18వ ఎడిషన్లో ట్రోఫీ గెలవడంతో కోహ్లీ చాలా ఎమోషనల్ అయ్యాడు.ఆర్సీబీకి కోహ్లీనే చాలా కాలం కెప్టెన్గా ఉన్నాడు, అతనితో పాటు చాలా మంది ఆర్సీబీకి కెప్టెన్సీ చేశారు. కానీ, ఏ ఒక్కరు కూడా ఆర్సీబీకి కప్పు అందించలేకపోయారు. కానీ, ఒక్కడు ఒకే ఒక్కడు.. యంగ్ కెప్టెనగా వచ్చి, కెప్టెన్సీ చేసిన తొలి సీజన్లోనే జట్టును అద్భుతంగా నడిపించి.. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ ట్రోఫీని అందించాడు. ఆర్సీబీ సాధించిన ఈ విజయంలో కెప్టెన్ రజత్ పటిదార్ కీలక పాత్ర పోషించాడు. అందుకే ఆ జట్టుకు పెద్ద దిక్కైన విరాట్ కోహ్లీ.. తన కలను నిజం చేసిన తన కెప్టెన్కు ఒక అరుదైన బహుమతిని ఇచ్చాడు. తన బ్యాట్ను తానే స్వయంగా రజత్కు ఇచ్చాడు.

ఇప్పటి వరకు ఎవరైనా అడిగితేనే తన బ్యాట్ను ఇచ్చిన కోహ్లీ.. తొలిసారి తానే స్వయంగా పటిదార్కు తన బ్యాట్ను గిఫ్ట్గా ఇచ్చాడు. కోహ్లీ ఇచ్చిన సర్ప్రైజ్ గిఫ్ట్కు రజత్ ఫిదా అయిపోయాడు. కోహ్లీ బ్యాట్ను ముద్దాడుతూ.. తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ప్రస్తుతం సోషల్ మీడియా మొత్తం ఆర్సీబీ సెలబ్రేషన్స్తో నిండిపోయింది. ఇప్పుడు అందులో కోహ్లీ రజత్కు బ్యా గిఫ్ట్కు ఇచ్చిన వీడియో కూడా చేరిపోయింది.



# జితేశ్ శర్మ మైండ్ బ్లోయింగ్ షాట్

8 ఏళ్ల తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కల నెరవేరింది. ఫైనల్ పోరులో పంజాబ్ కింగ్స్పై ఆరు పరుగులతో విజయం సాధించి.. తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఈ మ్యాచ్ టాస్ గెలిచి పంజాబ్ బౌలింగ్ ఎంచుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 43 పరుగులు చేయగా.. రజత్ పటీదార్ 26, లివింగ్స్టోన్ 25, జితేష్ శర్మ 24 పరుగులు చేశారు. జితేష్ శర్మ ఆడిన షాట్స్ మ్యాచ్కే హైలెట్గా నిలిచాయి. ఆడిన పది బంతుల్లో రెండు సిక్సర్లు, రెండు ఫోర్ల సాయంతో 24 రన్స్ చేసి.. కీ రోల్ ప్లే చేశాడు. జేమీసన్ బౌలింగ్లో కీపర్ వెనుక షాట్ వీడియో నెట్టింట వైరల్గా మారింది. చప్పగా సాగుతున్న ఆర్సీబీ ఇన్నింగ్స్లో 17వ ఓవర్ స్వరూపాన్ని మార్చేసింది. కైల్ జేమీసన్ 17వ ఓవర్ వేయడానికి వచ్చాడు. ఆ సమయంలో జితేష్ శర్మ స్ట్రైక్లో ఉన్నాడు. జేమీసన్ మొదటి బంతిని మంచి లెంగ్త్లో బౌలింగ్ చేశాడు. అయితే ఈ బంతిలో జితేష్ శర్మ డిఫరెంట్ షాట్ కొట్టాడు. లగాన్ స్టైల్ వికెట్ కీపర్ తలపై సిక్స్ కొట్టాడు. ఈ షాట్ చూసి కామెంట్రీ బాక్స్లో ఉన్న ఏబీ డివిలియర్స్ కూడా షాక్ అయ్యాడు. ఈ సిక్స్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ తరువాతి బంతిని కూడా జితేష్ శర్మ సిక్సర్గా మలిచాడు. ఇదే ఓవర్లో లివింగ్స్టోన్ కూడా ఓ సిక్సర్ బాదడంతో మొత్తం 23 పరుగులు వచ్చాయి. అయితే 18వ ఓవర్లో వైషాక్ కేవలం 5 పరుగులే ఇవ్వగా.. 19వ ఓవర్లో అజ్మతుల్లా 14 రన్స్ ఇచ్చాడు. ఇక చివరి ఓవర్ అర్షదీప్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మూడు వికెట్లు తీసి.. కేవలం మూడు పరుగులు ఇచ్చాడు. దీంతో కచ్చితంగా 200 పరుగులు దాటుతుందని అనుకున్న పంజాబ్ స్కోరు.. 190 రన్స్ వద్దే ఆగిపోయింది. ఇదే పిచ్లో ముంబైపై 200 పైగా లక్ష్యాన్ని ఛేదించిన పంజాబ్ ముందు ఈ టార్గెట్ సరిపోతుందా అని ఆర్సీబీ ఫ్యాన్స్ కంగారు పడ్డారు. అందుకే తగ్గట్లే పంజాబ్ ఇన్నింగ్స్ కూడా ఆరంభంలోనే దూకుడుగా సాగింది. అయితే వరుస విరామల్లో వికెట్లు కోల్పోవడం.. సాధించాల్సిన రన్రేట్ పెరిగిపోవడం.. ఆర్సీబీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పంజాబ్ ఓటమి వైపు పయనించింది. చివర్లో సుశాంక్ సింగ్ 30 బంతుల్లో 61 పరుగులతో దూకుడుగా ఆడినా ప్రయోజనం లేకపోయింది. చివరికి ఆరు పరుగులతో ఓటమిపాలైంది. ఆర్సీబీ విజయంతో 18 ఏళ్లుగా ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ సంబరాలు ఒక్కసారిగా అంబరాన్ని అంటాయి.

# చరిత్ర సృష్టించిన కృనాల్ పాండ్యా!



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) స్టార్ ఆల్రౌండర్ కృనాల్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఫైనల్స్లో రెండు సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఏకైక ప్లేయర్గా నిలిచాడు. మరే ఆటగాడు ఈ ఫీట్ సాధించలేదు. ఐపీఎల్ 2025 సీజన్లో భాగంగా పంజాబ్ కింగ్స్తో మంగళవారం జరిగిన ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించింది. ఈ కీలక ఫైనల్లో కృనాల్ పాండ్యా (2/17) అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కృనాల్ పాండ్యాకు ఇది నాలుగో ఐపీఎల్ టైటిల్. గతంలో అతను ముంబై ఇండియన్స్ తరఫున మూడు టైటిల్స్ అందుకున్నాడు. 2017, 2019 సీజన్లతో పాటు 2020 సీజన్లలో ముంబై తరఫున కృనాల్ పాండ్యా టైటిల్ అందుకున్నాడు. ఐపీఎల్ 2017 ఫైనల్లో కృనాల్ పాండ్యా(38 బంతుల్లో 47) అసాధారణ బ్యాటింగ్తో ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే ఆటగాడు కూడా రెండు ఫైనల్స్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోలేదు. ఐపీఎల్ 2016లో ముంబై తరఫున అరంగేట్రం చేసిన కృనాల్ పాండ్యా 2021 వరకు ఆ జట్టులో కొనసాగాడు. ఐపీఎల్ 2022 మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్కు మారిన అతను గతేడాది వరకు ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో కృనాల్ పాండ్యాను ఆర్సీబీ రూ. 5.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్లో కృనాల్ పాండ్యా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. బ్యాటింగ్లో విఫలమైనా.. బౌలింగ్లో దుమ్మురేపాడు. 15 మ్యాచ్ల్లో 8.24 ఎకానమీతో 17 వికెట్లు తీసాడు.ఫైనల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(35 బంతుల్లో 3 ఫోర్లతో 43) టాప్ స్కోరర్గా నిలవగా.. మయాంక్ అగర్వాల్(24), రజత్ పటీదార్(26), లివింగ్ స్టోన్(25), జితేష్ శర్మ(24) పర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్దీప్ సింగ్(3/40), కైల్ జెమీసన్(3/48) మూడేసి వికెట్లు తీయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్, విజయ్ కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు.అనంతరం 20 ఓవర్లలో పంజాబ్ కింగ్స్ 7 వికెట్లకు 184 పరుగులే చేసి ఓటమిపాలైంది. శశాంక్ సింగ్(29 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్(2/38), కృనాల్ పాండ్యా(2/17) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్, రొమారియో షెఫర్డ్ తలో వికెట్ తీసారు. శ్రేయస్ అయ్యర్(1) వైఫల్యం ఆర్సీబీకి కలిసొచ్చింది.



# గుడ్ వైఫ్ వెబ్ సీరిసితో వస్తోన్న ప్రియమణి

ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు- సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు- దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు- మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు- జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.

# 15 ఏళ్లు పూర్తి చేసుకున్న వేదం

## నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్

అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు- నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు- ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.





# థగ్‌లైఫ్‌తో అభిరామి రీ ఎంట్రీ

## లిప్‌లాక్ సీన్లలో కమల్‌తో ముద్దులాట

చిత్రపరిశ్రమలో మరోమారు సీనియర్ హీరోయిన్ అభిరామి పేరు బాగా వినపడుతుంది. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా తెరకెక్కిన 'థగ్‌లైఫ్' మూవీతో అభిరామి కమల్ సరసన నటించి తిరిగి ఫామ్ లోకి వచ్చింది. జూన్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే ఈ ట్రైలర్‌లో ముఖ్యంగా కమల్ హాసన్, అభిరామి మధ్య ఘాటైన లిప్‌లాక్ సీన్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. దీంతో ప్రజెంట్ జనరేషన్ వారు ఈ హీరోయిన్ గురించి సెర్చింగ్ మొదలు పెట్టారు.. కేరళకు చెందిన అభిరామి అసలు పేరు దివ్య గోపికుమార్. 1995లో 'కథపురుషన్' అనే మలయాళ సినిమాలో బాలనటిగా కనిపించి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది. తెలుగులో 'థ్యాంక్యూ సుబ్బారావు', 'చార్మినార్', 'చెప్పవే చిరుగాలి' వంటి సినిమాల్లో నటించారు. ఇక 2009లో రాహుల్ పవనన్‌తో ఆమె వివాహం జరిగి, దాదాపు పదేళ్ల పాటు- సినిమాలకు దూరంగా ఉన్న అభిరామి.. 2014లో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చారు. నాటి నుంచి తన వయసు, ఇమేజ్, అనుభవాన్ని దృష్టిలో పెట్టు-కుని కథాబలమున్న చిత్రాలనే చేస్తూ వస్తున్నారు అభిరామి. కానీ అందం విషయంలో మాత్రం అలాగే ఉంది . 40 ఏళ్ళు దాటిన కూడా ఇప్పటికి యంగ్ లుక్ లో మెరుస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా తనకు సంబంధించిన ఫోటోలు పంచుకుంది.



# సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్‌డే

## విషెస్ చెప్పిన ఎన్టీఆర్, ప్రభాస్

తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్‌తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ , ప్రభాస్‌లు విషెస్ చెప్పారు. మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్‌ను అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదురుచూస్తున్నా. లవ్యూ అని తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రశాంత్ నీల్ ఫొటోలు షేర్ చేస్తూ విషెస్ చెబుతున్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. 'క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్‌కు ఇది పర్‌ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్' అంటూ రాసుకొచ్చారు.



# దేవిక అండ్ దానీ' ఫ్యామిలీ వెబ్ సిరిస్

## పవర్‌ఫుల్ రోల్‌లో రీతూవర్మ

టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెజిసిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ- వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు-న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు- పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ దానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685